ప్రజాశక్తి

మంగళవారం మే 7 2024 | 8 పేజీలు

శ్రీకాకుళం





సిపిఎం సీనియర్ నాయకులు శ్రీరాములు కన్నుమూత

(మెయిన్‌లో)

ఇచ్ఛాపురం ఎవరి పరం..?

- హ్యాట్రిక్ కోసం బెందాళం అశోక్ ప్రయత్నం
- జనసేనతో సమన్వయంలో ఇబ్బందులు
- మహిళా ఓటర్లను నమ్ముకున్న పిరియా విజయ
- అంతర్గత కుమ్ములాటల్లో వైసిపి



అశోక్



విజయ

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

ఇచ్ఛాపురం నియోజకవర్గాన్ని టిడిపి తన కంచుకోటగా భావిస్తుంటుంది. నియోజకవర్గం నుంచి టిడిపి ఎమ్మెల్యేగా బెందాళం అశోక్ రెండు పర్యాయాలు విజయం సాధించారు. మూడోసారి గెలిచి హ్యాట్రిక్ సాధించాలని తీవ్ర ప్రయత్నాలు సాగిస్తున్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు, సూపర్ సిక్స్ పథకాలు తమను గెలిపిస్తాయంటూ టిడిపి నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. వైసిపి మాత్రం ఈసారి ఈ సీటును ఎలాగైనా గెలిచి హ్యాట్రిక్‌ను అడ్డుకోవాలని చూస్తోంది. ఇందుకోసం అన్నిరకాల ప్రయత్నాలూ సాగిస్తోంది. పార్టీలో నెలకొన్న గ్రూపుల పోరు కొంత సద్దుమణిగినట్లు కనిపించినా, ఒకరికొకరు పెద్దగా సహకరించుకునే పరిస్థితి కనిపించడం లేదు.

రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్, వైసిపి గాలి వీచిన సమయాల్లోనూ ఇక్కడ టిడిపి గెలిచింది. 2009, 2019లో వచ్చిన ఫలితాలను పార్టీ నేతలు ఉదహరిస్తారు. 2009 ఎన్నికల్లో రాష్ట్రంలో, జిల్లాలో కాంగ్రెస్ పార్టీ హవా కనిపించింది. జిల్లాలో పది అసెంబ్లీ స్థానాల్లో తొమ్మిది కాంగ్రెస్ కైవసం చేసుకోగా, ఇక్కడ మాత్రం టిడిపి గెలిచింది. శ్రీకాకుళం ఎంపీగా పోటీ చేసిన కేంద్ర మాజీ మంత్రి కి.శే ఎర్రన్నాయుడుతో సహా జిల్లాలోని తొమ్మిది మంది టిడిపి అభ్యర్థులు (మిగతా...2లో)

భూములు కాజేసేందుకే ల్యాండ్ టైట్లింగ్

టిడిపి జిల్లా అధ్యక్షులు కలమట వెంకటరమణ



మాట్లాడుతున్న కలమట వెంకటరమణ

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

రాష్ట్ర ప్రజల భూములను కాజేసేందుకు వైసిపి ప్రభుత్వం ల్యాండ్ టైట్లింగ్ యాక్టును తీసుకొచ్చిందని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కలమట వెంకటరమణ ఆరోపించారు. నగరంలోని టిడిపి జిల్లా కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని గతేడాది అక్టోబరు 31వ తేదీ నుంచి అమల్లోకి తీసుకొస్తూ వైసిపి ప్రభుత్వం 512 జిఒను తీసుకొచ్చిందని తెలిపారు. ఎపి ల్యాండ్ అథారిటీని ఏర్పాటు చేసి, దానికి చైర్మన్, కమిషనర్, సభ్యులను నియమిస్తూ గతేడాది డిసెంబరు 29న ఉత్తర్వులు ఇచ్చారని చెప్పారు. భూ భక్ష చట్టంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత రావడంతో, ఎన్నికల్లో ప్రజలను మోసం చేయడానికి ఇంకా మార్గదర్శకాలు ఇవ్వలేదంటూ డ్రామాలు ఆడుతున్నారని విమర్శించారు. ఈ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని చెప్తున్నారని, దేశంలో ఏ రాష్ట్రం చట్టం చేయక ముందే ఎందుకు అమలు చేశారో జగన్ ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ల్యాండ్, శాండ్, వైన్, మైన్, గంజాయి, డ్రగ్స్, ఎర్రచందనం, రేషన్ బియ్యం కొల్లగొట్టడం ద్వారా రూ.ఎనిమిది లక్షల కోట్లు స్వాహా చేశారని ఆరోపించారు. ఈ పాపపు సొమ్మును భూముల్లోకి తరలించడానికి సివిల్ కోర్టులు అడ్డంకిగా ఉన్నాయని, కోర్టుల (మిగతా...2లో)

నేడు రాజ్‌నాథ్‌సింగ్ రాక

అరిణాం అక్కివలసలో ఎన్నికల సభ



ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ మంగళవారం జిల్లాకు రానున్నారు. ఎచ్చెర్ల నుంచి కూటమి తరుపున బరిలో ఉన్న బిజెపి అభ్యర్థి ఎన్.ఈశ్వరరావుకు మద్దతుగా ఆయన ప్రచారం చేయనున్నారు. ఇందులో భాగంగా ఎచ్చెర్ల మండలం (మిగతా...2లో)

నేడు సిఎం సభ



ప్రజాశక్తి - ఇచ్ఛాపురం

ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి, వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి మంగళవారం ఇచ్ఛాపురం వస్తున్నారు. విశాఖపట్నం నుంచి హెలీకాప్టరులో ఇచ్ఛాపురంలో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్‌కు మధ్యాహ్నం రెండు గంటలకు చేరుకుంటారు. అక్కడ్నుంచి రోడ్డు మార్గాన (మిగతా...2లో)

మూడో రోజు 2,804 ఓటేశారు

- సాఫీగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్
- ఇప్పటివరకు 36,307 మంది వినియోగం

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సోమవారం ప్రశాంతంగా సాగింది. ఉద్యోగులు అధిక సంఖ్యలో కేంద్రాలకు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కేంద్రాల వద్ద పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఓటింగ్ అనంతరం పోస్టల్ బ్యాలెట్ బాక్సులకు సీల్ వేసి అభ్యర్థుల ప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్‌రూమ్‌కు తరలించారు. జిల్లాలోని పది ఫెసిలిటేషన్ కేంద్రాల్లో నిర్వహించిన ఓటింగ్‌లో మొత్తం 2,804 మంది ఓటు హక్కు ఉపయోగించుకున్నారు. ఈనెల నాలుగో తేదీ నుంచి ఇప్పటివరకు మొత్తం 36,307 మంది ఓటు వేశారు.

ఎంపానల్‌కు దరఖాస్తుల స్వీకరణ




మాట్లాడుతున్న జిల్లా జడ్జి జునైద్ అహ్మద్ మౌలానా

ప్రజాశక్తి - శ్రీకాకుళం

మీడియేటర్లుగా ఎంపానల్ కావడానికి విశ్రాంత న్యాయాధికారుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు జిల్లా జడ్జి, న్యాయసేవాధికార సంస్థ జిల్లా అధ్యక్షులు జునైద్ అహ్మద్ మౌలానా తెలిపారు. జిల్లా కోర్టులో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థకు అనుబంధంగా మధ్యవర్తులుగా ఎంపానల్ కావడానికి ఆసక్తి ఉన్న వారు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు దరఖాస్తులను అందజేస్తే, వాటిని రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థకు పంపనున్నట్లు తెలిపారు. సమావేశంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఆర్.సన్యాసినాయుడు పాల్గొన్నారు.



కవిటిలో కురుస్తున్న వర్షం



నందిగాం : కూలిన చెట్టు

చల్లబడిన సిక్కోలు

- జిల్లాలో పలు ప్రాంతాల్లో ఈదురుగాలులతో వర్షం
- నందిగాంలో కూలిన చెట్టు

ప్రజాశక్తి - కవిటి, టెక్కలి, నందిగాం

ఎండ వేడిమికి అల్లాడుతున్న ప్రజలకు వరుణుడు ఉపశమనం కలిగించాడు. సోమవారం ఉదయం భానుడు ప్రతాపం చూపించగా, సాయంత్రం ఒక్కసారిగా మేఘావృతమైంది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులులతో కూడిన వర్షం కురిసింది. జిల్లాలోని పలు ప్రాంతాల్లో చిరుజల్లులు మొదలు భారీ వర్షం కురిసింది. ఈదురు గాలులకు నందిగాంలో చెట్టు నేలకూలింది. గాలులకు జీడి, మామిడి కాయలు నేలరాలాయి. మరోవైపు విద్యుత్ సరఫరా కూడా నిలిచిపోయింది. గాలులు, వర్షం తగ్గాక విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. కొద్దిరోజులుగా 40 డిగ్రీలకు పైబడి ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడానికే భయపడే పరిస్థితులు నెలకొన్నాయి. ఎండ వేడిమి, ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ప్రజలకు వర్షం ఉపశమనం కలిగింది. మరోవైపు వర్షాల్లేకపోవడంతో ఉద్యానవన పంటలపై ఆ ప్రభావం పడింది. ఉద్దాన ప్రాంతంలో నీరు లేక ఇప్పటికే చాలావరకు కొబ్బరి చెట్లు చనిపోయాయి. ఈ పరిస్థితుల్లో వర్షం కురవడంపై హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

ప్రశాంతంగా హోం ఓటింగ్

95.95 శాతం నమోదు

494 మంది ఓటర్లు ఉండగా 474 మంది (95.95 శాతం)

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

జిల్లాలో సోమవారం నిర్వహించిన హోం ఓటింగ్ ప్రశాంతంగా ముగిసింది. వికలాంగులు, 85 ఏళ్లు దాటిన వృద్ధులు ఇంటి వద్దనే తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. జిల్లాలో ఈ కేటగిరీలో మొత్తం ఓటు వేశారు. ఓటు వేయలేకపోయిన 20 మందిలో 12 మంది మరణించగా, మిగిలిన వారు ఇళ్ల వద్ద అందుబాటులో లేరు. పలాసలో పదికి పది మంది, పాతపట్నం 24కు 24 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు.

ఇచ్ఛాపురం ఎవరి పరం..?

ఓటమి చవిచూశారు. నియోజకవర్గం నుంచి అప్పట్లో టిడిపి తరుపున పోటీ చేసిన పిరియా సాయిరాజ్ ఒక్కరే గెలుపొందారు. 2019 ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా వైసిపి ప్రభంజనం కనిపించినా, టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన సిట్టింగ్ ఎమ్మెల్యే బెందాళం అశోక్ ఘన విజయం సాధించారు. ప్రస్తుతం మాత్రం ఇక్కడ టిడిపి, వైసిపి మధ్య గట్టి పోటీ నెలకొంది. ఇచ్ఛాపురం విషయంలో వైసిపి అనుసరించిన వ్యూహం టిడిపి అభ్యర్థి అశోక్‌కు చెమటలు పట్టిస్తోంది. 2019 ఎన్నికల్లో వైసిపి నుంచి పిరియా సాయిరాజ్ పోటీ చేసి ఓటమి పాలయ్యారు. దీంతో ఆయన్ను తప్పించి సాయిరాజ్ సతీమణి పిరియా విజయను ఈసారి ఎన్నికల బరిలో నిలిపింది. దీంతో ఇక్కడ పోటీ హోరాహోరీగా మారింది.

మహిళా ఓటర్లపైనే వైసిపి దృష్టి

ఇచ్ఛాపురం నియోజకవర్గంలో ఈసారి వైసిపికి కొంత సానుకూల వాతావరణం ఉన్నట్లు కనిపిస్తోంది. టిడిపి నుంచి రెండుసార్లు ఎమ్మెల్యేగా బెందాళం అశోక్ గెలవడం, వైసిపి నుంచి కొత్త ముఖం బరిలో నిలవడంతో పిరియా విజయకు కొంత కలిసొస్తున్నట్లు చర్చ సాగుతోంది. వైసిపి ప్రధానంగా మహిళా ఓటర్లపై ప్రత్యేక దృష్టిసారించింది. నియోజకవర్గంలో మహిళా ఓటర్లు అధిక సంఖ్యలో ఉన్నారు. ఇక్కడ మొత్తం 2,68,185 మంది ఓటర్లలో 1,37,434 మంది మహిళా ఓటర్లు, 1,30,751 మంది పురుష ఓటర్లు ఉన్నారు. మహిళా అభ్యర్థి కావడంతో అధిక శాతం ఓట్లు పిరియా విజయకు పడతాయని వైసిపి నాయకులు లెక్కలు వేసుకుంటున్నారు. నియోజకవర్గానికి చెందిన ముఖ్య నాయకులు గతంలో పిరియా సాయిరాజ్ వైఖరిని తీవ్రంగా వ్యతిరేకించారు. ఆయనకు టిక్కెట్ రాకుండా రకరకాల ప్రయత్నాలు సైతం చేశారు. పార్టీలో సాయిరాజ్‌కు ఉన్న పలుకుబడితో తన సతీమనికి సీటు తెప్పించుకోగలిగారు. ప్రస్తుతం వీరంతా విభేదాలను పక్కన పెట్టినట్లు కనిపిస్తున్నా, మనస్ఫూర్తిగా విజయం కోసం పనిచేయడం లేదన్న చర్చ నడుస్తోంది. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో అభ్యర్థుల తరుపున కుటుంబసభ్యులు విస్తృతంగా ప్రచారంలో పాల్గొంటున్నారు. ఇక్కడ మాత్రం సాయిరాజ్ పెద్దగా ప్రచారంలో పాల్గొనకపోవడం పార్టీకి బలహీనతగా మారింది.

తీవ్రంగా శ్రమిస్తున్న అశోక్

ఇచ్ఛాపురం నియోజకవర్గం నుంచి ఈసారి గెలిచి హ్యాట్రిక్ సాధించాలని టిడిపి అభ్యర్థి బెందాళం అశోక్ తీవ్రంగా శ్రమిస్తున్నారు. నియోజకవర్గంలో క్షేత్రస్థాయిలో అక్కడక్కడా మనస్ఫర్థలు ఉండడం కొంత బలహీనతగా ఉంది. తమను పట్టించుకోవడం లేదని, గ్రామాల్లో కనీసం సమాచారం ఇవ్వడం లేదనే అసంతృప్తి జన సైనికుల్లో ఉన్నట్లు తెలుస్తోంది. దీనిపై ఎమ్మెల్యే అశోక్ జనసేనతో సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేసి విభేదాల పరిష్కారానికి చొరవ చూపుతున్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు తమకు కొంత కలిసొస్తుందని టిడిపి నాయకులు అంచనా వేస్తున్నారు. గత ఎన్నికల్లో విడివిడిగా పోటీ చేసి గెలుపొందిన నేపథ్యంలో ప్రస్తుతం జనసేన మద్దతు కూడా కలిసి రావడంతో తాము

మొదటి పేజీ తరువాయి

గట్టెక్కుతామని టిడిపి నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

భూములు కాజేసేందుకే...

రక్షణను తొలగించడానికే రెవెన్యూ అధికారులకు సివిల్ కోర్టుల అధికారాల్ని కట్టబెడుతూ ల్యాండ్ టైట్లింగ్ చట్టం తెచ్చారని తెలిపారు. జగన్ బినామీ కంపెనీ ఇండోసోల్‌కు రామయ్యపట్నం పరిసరాల్లోనే 8,500 ఎకరాల రైతుల భూములను కారుచౌకగా కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా భూదందాలకు తెర తీసిన జగన్ బృందం లక్షలాది ఎకరాల భూములను కాజేసేందుకు చూస్తున్నారన్నారు. చట్టంలో టిఆర్ఒల నియామకమంటూ వైసిపి అనుకూల వ్యక్తులను నియమించి ఈ భూములను కాజేయనున్నారని ఆరోపించారు. ఈ కుట్రలను ప్రజలు తిప్పికొట్టాలని, ఈ ఎన్నికల్లో జగన్‌ను ఇంటికి పంపించి ఎవరి భూములను వారు రక్షించుకోవాలన్నారు. సమావేశంలో బిసి సాధికారిక సంఘ సభ్యులు వెంకటరామరాజు, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు గోర అనిల్ తదితరులు పాల్గొన్నారు.

నేడు రాజ్‌నాథ్‌సింగ్ రాక

అరిణాం అక్కివలసలో నిర్వహించనున్న బహిరంగ సభలో పాల్గొనున్నారు. విశాఖపట్నం ఎయిర్‌పోర్టు నుంచి ఉదయం 11.30 గంటలకు హెలీకాప్టరులో బయలుదేరి 12.10 గంటలకు ఎచ్చెర్ల సాయుధ పోలీస్ మైదానంలో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్‌కు చేరుకుంటారు. అక్కడ నుంచి రోడ్డు మార్గంలో 12.20 గంటలకు బహిరంగ సభ వేదిక వద్దకు చేరుకుంటారు. మధ్యాహ్నం 1.10 గంటల వరకు సభలో ప్రసంగించిన అనంతరం విశాఖకు బయలుదేరి వెళ్తారు. రాజ్‌నాథ్‌సింగ్ రాక నేపథ్యంలో పోలీసుశాఖ పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసింది.

నేడు సిఎం సభ

ఇచ్ఛాపురం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ కూడలి వద్ద సభాస్థలికి చేరుకుంటారు. 2.20 నుంచి మూడు గంటల వరకు బహిరంగ సభలో ప్రసంగిస్తారు. 3.10 గంటలకు అక్కడ్నుంచి బయలుదేరి 3.20 గంటలకు హెలీప్యాడ్ వద్దకు చేరుకుంటారు. 3.30 గంటలకు హెలీకాప్టరులో విశాఖపట్నం బయలుదేరి వెళ్తారు. సిఎం సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దసంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని వైసిపి జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ కోరారు.

బెల్లం ఊటలు ధ్వంసం

ప్రజాశక్తి- మెళియాపుట్టి

మండలంలోని జన్నిబందలో టెక్కలి సెబీ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం, పలాస డిటిఎఫ్ సిబ్బంది సారా తయారీ స్థావరాలపై సంయుక్త దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 1100 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేయగా, 30 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేశారు. అనంతరం గ్రామ ప్రజలకు నాటు సారా తయారీ వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సెబి సిఐ జి.రాజశేఖర్ నాయుడు, సిఐ పి.రామచంద్రకుమార్ పాల్గొన్నారు.

FORMAT C-1

DECLARATION ABOUT CRIMINAL CASES

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **GOUTHU SIREESHA**

Name of political party: **TELUGU DESAM PARTY**

Name of Election: **GENERAL ELECTIONS HOP/APLA – 2024**

Name of Constituency: **02 - PALASA ASSEMBLY CONSTITUENCY**

I, **GOUTHU SIREESHA** : (name of candidate), a candidate for the Above mentioned Election, declare for public information the following details about my criminal antecedents:

Sl.No	Pending Criminal Cases			
(a)	FIR No. with name and address of Police Station concerned	Cr.No 294/2022 Kasibugga Police station	Cr.No 139/2021 Vajrapukothur police station	Cr.No 04/2022 CID CCPS, CID Head Quarters, Mangalagiri
(b)	Case No. with Name of the Court	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE
(c)	Section(s) of Concerned Acts/Codes involved (give no. of the Section, e.g. Section...of IPC, etc.).	Under Sections 447,352,506 read with 34 IPC	Under Sections 323,34,341,506 -IPC	464,465,466,469,471,474,500,505(1) IPC , 66 © IT Act-2000 and sec 7 of the state emblem of India (Prohibition of improper use) Act -2005, Sec-3 of Emblems and Names(Prevention of Imprper Use) Act-1950
(d)	Brief description of offence	Allegation of Visiting a place unauthorizedly in Nemalikonda palasa afrea in kasibugga Muncipality ...under nvestigation	Agitation on titli compensa-tion.., violation of law and order Pending Trial	Face Book Forward and misuse of AP Govt Emblem
(e)	Whether charges have been framed (mention YES or NO)	NO	NO	NOT APPLICABLE
(f)	If answer against (e) above is YES, then give the date on which charges were framed	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE
(g)	Whether any Appeal/ Application for revi-sion has been filed against the proceed-ings (Mention YES or NO)	NO	NO	NO

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

GOUTHU SIREESHA

TELUGU DESAM PARTY CONTESTING CANDIDATE,
NO.02, PALASA ASSEMBLY CONSTITUENCY

243 మంది ఓటు హక్కు వినియోగం

ప్రజాశక్తి- ఆమదాలవలస

నియోజకవర్గానికి సంబంధించి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ మూడోరోజు సోమవారం పట్టణంలోని జూనియర్ కళాశాలలో ఉదయం 9 గంటలకు ప్రారంభమైంది. ఈ ఓటింగ్‌లో పలువురు ఉద్యోగులు పాల్గొని తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. అలాగే పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నిర్వహిస్తున్న జూనియర్ కళాశాల వద్ద ప్రధాన పార్టీ అభ్యర్థులకు చెందిన ప్రతినిధులు కళాశాల ఆవరణలో పోటాపోటీగా శిబిరాలు నిర్వహించారు. ఒకానొక దశలో పోలీసులు కళాశాల ప్రధాన గేటు వద్దకు వచ్చిన వైసిపి వర్గీయులను చెదరగొట్టారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌లో 243 ఓట్లు పోలయ్యాయి. రిటర్నింగ్ అధికారి ఎం.నవీన్ ఆధ్వర్యంలో జూనియర్ కళాశాలలోని స్ట్రాంగ్ రూమ్‌లో ఎన్నికల బ్యాలెట్ పత్రాలను భద్రపరిచారు.

స్వచ్ఛందంగా ఓటు వేద్దాం

శ్రీకాకుళం అర్బన్: మనమంతా స్వచ్ఛందంగా ఓటు వేసి, ప్రజాసౌమ్యాన్ని పరిరక్షించుకుందామంటూ లయన్స్ క్లబ్ సెంట్రల్ ఆధ్వర్యాన ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్‌టిసి కాంప్లెక్స్ ఆవరణలో సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో నగరానికి చెందిన ప్రముఖ నృత్య కళాకారిణి నీరజ సుబ్రహ్మణ్యం బృందం, ఓటుహక్కుపై అవగాహనను నృత్య రూపంలో ప్రదర్శించారు. కార్యక్రమంలో క్లబ్ సెంట్రల్ అధ్యక్షులు పొన్నాడ రవి కుమార్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రతి వందమంది ఓటర్లలో 30 మంది తమ ఓటుహక్కును వినియోగించుకోవడం లేదని, పద్దెనిమిది నుంచి నలభై ఏళ్ల లోపు ఉన్నవారు కూడా ఓటు వేయడం లేదన్నారు. వృద్ధులు తమ ఓటుహక్కు వినియోగించుకోవడం పట్ల శ్రద్ధ చూపుతున్నారని, వారిని స్ఫూర్తిగా తీసుకుని ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో నటుకుల మోహన్, బి. దేవ భూషణరావు, డి.విష్ణుమూర్తి, ఎస్.మణి, సభ్యులు డాక్టర్ బి. సురేష్, డి. తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.



జెసిఐ ఆధ్వర్యాన స్పీచ్ క్రాఫ్ట్

శ్రీకాకుళం అర్బన్: జెసిఐ సన్‌రైజర్స్ శ్రీకాకుళం చాప్టరు ఆధ్వర్యాన స్పీచ్‌క్రాఫ్ట్‌పై అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నగరంలోని ప్రైవేట్ హోటల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు సురేష్ గొంప హాజరయ్యారు. గత మూడు రోజుల పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి 34 మంది జెసిఐ ప్రతినిధులు పాల్గొన్నారు. అవగహన కార్యక్రమంలో జాతీయ శిక్షకులు రఘు నందన్, శివ సత్యనారాయణ, జిపిఆర్ కృష్ణ శిక్షణ అందించారు. కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా జెఎఫ్ఎస్ శ్రీధర్, జెసిఐ సెనటర్ పవన్ కుమార్, ప్రముఖ వైద్యులు నక్క విజయకుమార్, సింధూర తాడి, జోన్ వైస్ ప్రెసిడెంట్ సాయి సుధీర్‌లు పాల్గొన్నారు. సమాజంలో ఎలా మసలు కోవాలి, ఎవరితో ఎలా మాట్లాడాలో తెలియక ఇబ్బంది పడుతున్నారని, తమ వ్యాపారంలో రాణించడానికి పబ్లిక్ స్పీకింగ్ ఎంతో అవసర మన్నారు. ప్రధానంగా పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు సరైన అవగాహన లేక ఉద్యోగాలను పొందలేక పోతున్నారన్నారు. అటువంటి వారికి ఈ శిక్షణ ఎంతగానో ఉప కరిస్తుందన్నారు. జూనియర్ ఛాంబర్ అఫ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యాన సమాజ హితం కోరి ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఈవెంట్ చైర్మన్ ఈశ్వర్, ప్రాజెక్ట్ చైర్మన్ సంతోష్ దూసి, జెసిఐ శ్రీకాకుళం సన్‌రైజర్స్ అధ్యక్షులు డాక్టర్ వినోద్ కుమార్, సెక్రటరీ ప్రవీణ్ కుమార్, సెక్రటరీ ప్రవీణ్ సింగూరు, సభ్యులు వెంకటేష్, డాక్టర్ మాధనిక, డాక్టర్ అనిత దేవి, డాక్టర్ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పోర్టు నిర్వాసితులను ఆదుకున్నాం

కోటబొమ్మాళి: సంతబొమ్మాళి మండలం మూలపేట పోర్టు నిర్వాసితులపై మాట్లాడే హక్కు ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడుకు లేదని మండల పరిషత్ ఉపాధ్యక్షులు బోయిన నాగేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. భావన పాడు పోర్టు నిర్మాణ విషయంలో అప్పటి టిడిపి ప్రభుత్వం అక్కడ ప్రజలకు న్యాయం చేయలేకనే వారు భూములు ఇవ్వలేదని అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సంతబొమ్మాళిలో పర్యటిస్తూ అచ్చెన్నాయుడు టిడిపి అధికారంలోకి వచ్చిన తరువాత మూలపేట పోర్టు నిర్వాసితులకు న్యాయం చేస్తానని హామీనివ్వడం హాస్యాస్పందంగా ఉందన్నారు. నిర్వాసితులు కోరిన డబ్బులను, నౌపడలో అన్ని మౌలిక సదుపాయాలతో ఇళ్లు ఇప్పటికే సిఎం జగన్ ఇచ్చి వారికి న్యాయం చేశారన్నారు. సింహాచలం, అప్పలరాజురెడ్డి, మోహనరావు, పాల్గొన్నారు.

మూడు చక్రాల
కుర్చీ వితరణ

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

నగరంలో బిక్ష మెత్తుకుని జీవనం సాగిస్తున్న వృద్ధుడు ముద్దాడ సూర్యనారాయణ నడవలేని స్థితిలో జీవనం సాగిస్తున్నాడు. నడక సాధ్యం కాక ఇబ్బంది పడుతున్న ఆయనకు రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్ మోహనరావు సోమవారం మూడు చక్రాల కుర్చీని అందజేశారు. అవసరమైన చికిత్సతో పాటు ప్రతినెలా మందులు ఉచితంగా అందించేందుకు చర్యలు తీసుకుం టున్నట్టు తెలిపారు. అలాగే నగరానికి చెందిన కొన్న పాపారావు అనే వృద్ధుడికి అవసరమైన బట్టలను అందజేశారు. కార్యక్రమంలో డా.నిక్కు అప్పన్న, ఆయిషా బేగం తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి- ఆమదాలవలస

పురపాలక సంఘం పరిధిలోని 23వ వార్డు లక్ష్మడుపేట వద్ద శ్రీకాకుళం నుంచి పాలకొండ వెళ్లే ప్రధాన రహదారిపై శ్రీ భక్తాంజనేయ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రయాణికులకు చల్లని మజ్జిగను పంపిణీ చేశారు. సోమవారం కీర్తిశేషులు దుంపల విష్ణు తృతీయ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారులు దుంపల నేతాజీ, శివాజీ, కుటుంబ సభ్యుల ఆర్థిక సహకారంతో చలివేంద్రాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ చలివేంద్రాన్ని లక్కుడుపేటకు చెందిన యువకులు యువజన సంఘంగా ఏర్పడి స్వచ్ఛందంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చలివేంద్రం నిర్వాహకులు మొదల వలస సతీష్, బైరెడ్డి అప్పలరాజు, దుంపల చేతన్, పైడి జస్వంత్, హేమంత్, ఎన్ని ఉపేంద్ర తెలిపారు. ఈ చలివేంద్ర ప్రారంభ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు దుంపల చిరంజీవి, గురుగుబెల్లి నాగేశ్వరరావు, బగాది వెంకట రమణ, కూర్మాన సత్య నారాయణ, కూన షణ్ముఖాంజనేయులు, పైడి కూర్మారావు తదితరులు పాల్గొన్నారు.

IN THE HON BLE COURT OF THE SENIOR CIVIL JUDGE, SOMPETA.
E.A.13/2023 in E.A 6/2018 in E.P.5/2018 in O.S.2/2012.

Between:
Pandiri Hemantha rao ...Petitioner
And:
Nimmana Parvateesam and others ...Respondents.

To,
Respondent No 10:
Nimmana Rama rao s/o Ganesh, Cultivation, Baruva. Post Baruva, Sompeta Mandal.

NOTICE

Please take notice that the Petitioner has filed the above cliam petition claiming the title of the of the piaint schedule property. You are the Legal representatives of deceased Nimmana Ganesh and a petition for the Impleding you as LR of the deceased Nimmana Ganesh is filed and and the petition stands posted to **9-5-2024 at 10.30 AM** for your appearance before the Hon Ble Court to file objections if any and failing which the matter will be decided in your absence.

// BY COURT ORDER //

VINAYA C. PATNAIK
ADVOCATE,
SOMPETA, CELL: 9440106427.

IN THE HONOURABLE COURT OF THE JUNIOR CIVIL JUDGE AT KOTTURU.
IA 100/2021 in OS 27/2021

Between:
Boddepalli Manmadha Rao ...Petitioner/Plaintiff.
And:
Savadana Kishore ...Respondent/Defendant

To,
Savadana Kishore, S/o Appayya, R/o D/Nor 4-2, Ravichandri (vill), L.N Peta Mandal, Srikakulam Dist-AP.

NOTICE

Please take notice in the above matter that the above numbered matter is posted to 17-5-2024 for your appearence. So you are here by directed to appear before the above court **at 10:30 AM., on 17-5-2024** in person or through Advocate without fail. otherwise the mattar will be decided in your absence

// BY COURT ORDER //

ARUBOLU DHARMA RAO
ADVOCATE,
Cell: 6281219936, 9490223030.

FORMAT C-1
DECLARATION ABOUT CRIMINAL CASES

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India &Anr.)

Name and address of candidate : **PEDADA PARAMESWARA RAO**
Ijjavaram village, Naupada r.s post,
Santhabommali mandal,
Srikakulam district.

Name of political party: **INDIAN NATIONAL CONGRESS**
(Independent candidates should write "Independent" here)

Name of Election: **Lok Sabha Elections 2024**

Name of Constituency: **02 - Srikakulam**

I **PEDADA PARAMESWARA RAO** (name of candidate), acandidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

SI.No	Name of Court	Case No and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
	CC 190/2018, JFCM Court, Kothavalasa, Vizianagaram District.	FIR NO 257/2013, Dated 08.10.2013.	Discharge petition before the Hon'ble Highcourt, A.P, is under pending.	U/s 420, 465, 468, 471 R/W 34 IPC. The candidate's name had been shown as A2 in the above case since he is the owner of the house in which the offence is allegedly committed by an anonymous offender which is punishable under the aforementioned sections.

*In the case of election to Council of States or election to Legislative Council by MPs, mention the election concerned inplace of name of constituency.

PEDADA PARAMESWARA RAO
INDIAN NATIONAL CONGRESS PARTY CONTESTING CANDIDATE, NO.02, SRIKAKULAM LOK SABHA ELECTION-2024

రెడ్డి శాంతి ఇంటింటా ప్రచారం

ప్రజాశక్తి- మెళియాపుట్టి

ప్రతి పేదవాడి ఇంటికీ ప్రభుత్వ పథకం అందించిన ప్రభుత్వం వైసిపి అని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని గంగరాజపురం, పెద్దలక్ష్మీపురం, శేఖరాపురం, జోడూరు పంచాయతీల్లో సోమవారం ఉపాధి హామీ పనుల వద్దకు వెళ్లి కూలీలతో మాట్లాడారు. కూలీలతో కలిపి మట్టి తట్టెను తలపై పెట్టుకుని ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు వాస్తవాలు గమనించాలని కోరారు. మన పాలన మనమే చేసుకునేలా మనకు ఒక అవకాశం కల్పించిన నాయకుడు జగన్మోహన్‌రెడ్డి అని తెలిపారు. జగన్ మళ్లీ సిఎం రావాలంటే ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి ఎంపీ అభ్యర్థి పేరాడ



మట్టి తట్టెను తలపై పెట్టుకున్న రెడ్డి శాంతి

తిలక్, ఎమ్మెల్యే అభ్యర్థి తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి రాణా ఈశ్వరమ్మ, ఎంపిపి ప్రతినిధి బి.ఉదయ్‌కుమార్, జెడ్‌పిటిసి గూడ ఎండయ్య, వైస్ ఎంపిపి ఎస్.ఆదినాయుడు, పాడి అప్పారావు, పిఎసిఎస్ అధ్యక్షులు ఉర్లానా బాలరాజు, సర్పంచ్‌లు వట్టికుల్ల శంకర్, గణేష్ ప్రధాన్, పెద్దింటి చంద్రరావు, పెద్దింటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి



ప్రచారం చేస్తున్న ఎంపీ రామ్మోహన్ నాయుడు

ప్రజాశక్తి- పోలాకి

టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఎంపీ రామ్మోహన్ నాయుడు అన్నారు. మండలంలోని ఉరజాం, నరసాపురం గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి బగ్గు రమణమూర్తితో కలిసి సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై వేసి తమను, ఎమ్మెల్యేను గెలిపించాలని కోరారు. అనంతరం టిడిపి అమలు చేయనున్న సూపర్ సిక్స్ పథకాలను వివరించాఉ. కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు ఎం.వెంకట అప్పలనాయుడు, ఖైరి భాస్కరరావు, తమ్మినేని భూషణరావు, రోణంకి కృష్ణంనాయుడు, రోణంకి నర్సింగరావు పాల్గొన్నారు.

అవకాశమిస్తే అభివృద్ధి చేస్తా

ప్రజాశక్తి- పలాస

తన తండ్రి మజ్జి తులసీదాస్ ఉమ్మడి రాష్ట్రాన్ని పిసిసి అధ్యక్షులుగా, మాజీ మంత్రిగా పని చేసి ఈ ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేశారని, ఆయన తనయుడుగా తన వంతుగా పలాస నియోజకవర్గాన్ని అభివృద్ధి అవకాశాన్ని కల్పించాలని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మజ్జి త్రినాథ్ బాబు కోరారు. మండలంలోని కుంటికోట, మకరజోల, పిడిమందస, డబారు, మధ్యదేవుపురం, దేవుపురం గ్రామాల్లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మందస ప్రాంతంలోని అన్ని రిజర్వాయర్లు ఆధునికీకరించి పంట భూములకు సాగునీరు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు.

గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించడం వల్ల డబారుసింగ్, కళింగదళ్, దామోదరసాగర్ తదితర రిజర్వాయర్లు అలాగే ఉండిపోయన్నారు. గిరిజన గ్రామాల్లో మౌలిక



ప్రచారం చేస్తున్న త్రినాథ్‌బాబు

సదుపాయాలు కల్పించి రోడ్లు, తాగునీరు అందిస్తామన్నారు. కార్యక్రమంలో కొర్ల హేమారావుచౌదరి, బద్రి సీతమ్మ, దుప్పల చలపతిరావు, ఉప్పాడ రాజారావు, కొర్ల విశ్వనాథం, ఎస్.భీమారావు, ఎస్.శాంతమ్మ, నాగవంశం దిలీప్‌కుమార్ పాల్గొన్నారు.

వైసిపి హయాంలోనే గ్రామాల అభివృద్ధి

పశు సంవర్ధకశాఖ మంత్రి అప్పలరాజు



ప్రచారం చేస్తున్న మంత్రి అప్పలరాజు

పలాస : వైసిపితోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని పశుసంవర్ధకశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. మండలంలోని కేదారిపురం, చినంచల, పెదంచల పంచాయతీల్లో సోమవారం ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లోని సమస్యలను గ్రామంలో పరిష్కరమయ్యే దిశగా సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజలకు విస్తృత సేవలు అందిస్తున్నామని అన్నారు. 60 ఏళ్లుగా పరిపాలన చేసిన గౌతు కుటుంబం ఈ ప్రాంతానికి ఏమీ అభివృద్ధి చేయలేదన్నారు. రూ.700 కోట్లతో శుద్ధజలం ప్రాజెక్టు పూర్తి చేసి ఇంటింటికీ తాగునీరు అందిస్తున్నామన్నారు. పెదంచల, టెక్కలిపట్నం ప్రభుత్వ ప్రాథమి కొన్నత పాఠశాలలను ఉన్నత పాఠశాలలుగా అప్‌గ్రేడ్ చేశామని చెప్పారు. ఈ ఏడాది పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారన్నారు. బ్రహ్మణతర్లా ఉన్నత పాఠశాలను బాలికల జూనియర్ కళాశాలగా అప్‌గ్రేడ్ చేసి తరగతులు కొనసాగుతున్నాయని అన్నారు. ప్రతి సచివాలయం వద్దా రైతు భరోసా, సచివాలయం, హెల్త్ సెంటరు నిర్మాణాలు చేపట్టి ప్రజలకు సేవలు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పలాస పిఎసిఎస్ అధ్యక్షులు పైల వెంకటరావు, ఎంపిపి ప్రతినిధి ఉంగ సాయికృష్ణ, సచివాలయ మండల కన్వీనరు దువ్వాడ రవికుమార్, బడగల బల్లయ్య, పొట్నూరు జోగారావు, బమ్మిడి దుర్యోదన పాల్గొన్నారు.



తెలుగు తమ్ముళ్ల అంతర్మథనం

ప్రజాశక్తి- టెక్కలి

టెక్కలి మండల తెలుగుదేశం పార్టీ తమ్ముళ్ల మదిలో అంతర్మథనం చోటుచేసుకుంటుంది. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో టిడిపి చేరికలపై తమ్ముళ్ల ఖేద, మోదాలు కనిపిస్తున్నాయి. పార్టీ బలోపేతం క్రమంలో చేరికలు హర్షించదగ్గ విషయమైనా... భవిష్యత్‌లో జరగబోయే స్థానిక సంస్థాగత ఎన్నికల్లో తమ స్థానం ఏమిటనే ప్రశ్నకు సమాధానం దొరక్క అంతర్మదనం చెందుతున్నారు. ఎన్నికల్లో భాగంగా పోలింగ్ తేదీ ముందు రోజు వరకు టిడిపి తలుపులు తెరిచే ఉంటాయని, అప్పటి వరకు పార్టీలో చేరాలనుకునే వారు చేరవచ్చు అని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు ప్రకటించారు. ఈ నేపథ్యంలో టిడిపిలో చేరికలు భారీగానే ఉంటున్నాయి. అయితే ఈ అతి చేరికలు భవిష్యత్‌లో ఏ వైపు దారితీస్తాయో అనే సందేహాలను తమ్ముళ్లు వ్యక్తం చేస్తున్నా... తమ



మనోగతాన్ని అది నాయకుని ముందు వ్యక్తపర్చలేని పరిస్థితి తమ్ముళ్లలో నెలకుంది. ఇప్పటి వరకు ద్వితీయ శ్రేణి నాయకత్వం మొదటి నుంచీ పార్టీనే నమ్ముకుని కొందరు తమ్ముళ్లు ఉన్నారు. అటువంటి వారి గ్రామాల నుంచి కూడా చేరికలు ఉండడంతో ప్రస్తుతం ఉన్న నాయకులకు భవిష్యత్‌లో ఆటంకంగా మారనుంది. కాగా, చేరికలు జరుగుతున్నా ప్రస్తుతం ఉన్న ఆ ప్రాంతీయ నాయకులకూ తెలియకుండా చేరికలు జరగడంతో తమ్ముళ్లు నాయకుని తీరుపై అసంతృప్తిగా ఉండడం గమనార్హం. ఇదిలా ఉండగా ప్రస్తుతం జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో పొత్తులు ఉన్నాయి. టెక్కలి మండలంలో బిజెపి బలంగా లేనప్పటికీ జనసేన పార్టీ మాత్రం అంతో, ఇంతో బలంగా ఓటు బ్యాంకు ఉంది. దీంతో స్థానిక సంస్థాగత ఎన్నికల్లో జనసేన కూడా సీట్లు అడిగితే తమ పరిస్థితి ఏమిటనేది సందేహం. ఇటువంటి నేపథ్యంలో టిడిపిలో చేర్పించుకున్న వారికి, చేరుతున్న వారికి ఏదో ఆశ చూపెట్టడం అనేది ఉంటుంది. అటువంటప్పుడు వీరు స్థానిక సంస్థాగత ఎన్నికల్లో తమకు పోటీరారు అనే నమ్మకం ఉందా? అనే సందేహాన్ని వ్యక్తపర్చుస్తున్నారు. కాగా, నామినేటడ్ పదవులతో సంతృప్తిపరుస్తామంటే ఎన్ని నామినేటడ్ పదవులను కట్టబెట్టగలరు అనేది ప్రశ్నార్థకం. ఇదిలా ఉండగా నియోజకవర్గం అభివృద్ధి కింజరాపు అచ్చెన్నాయుడు వల్లే జరుగుతుందని భావిస్తూ... పార్టీలో చేరుతున్నారనే వాదన వినిపిస్తుంది. ఇదంతగా నమ్మదగే అభిప్రాయం కాదన్నది పలువురు అంటున్నారు. ఏదేమైనా టిడిపిలో ప్రస్తుతం జరుగుతున్న చేరికలు భవిష్యత్‌లో ఎటువైపు దారితీస్తాయా? అనేది చూడాలని తెలుగు తమ్ముళ్లు భావిస్తున్నారు.

సిరా చరిత్ర తెలుసా?

- ఎన్నికల్లో ఇదే ముఖ్యం
- ఎడమచేతి చూపుడు వేలి గోరుపై వేస్తారు
- ఇది ఉంటే ఓటు హక్కును వినియోగించుకున్నట్లే..



ప్రజాశక్తి- శ్రీకాకుళం

ఓటు వేశారా? అంటే నోటితో సమాధానం చెప్పనవసరం లేదు. నేరేడు రంగులో ఉన్న సిరా గుర్తున్న వేలుని చూపిస్తే చాలు. సిరా చుక్కకు, ఓటుకు ఉన్న సంబంధం అటు వంటిది. ఈ సిరా వేస్తేనే ఓటు హక్కు వినియోగించుకున్నట్లు గుర్తింపు ఉంటుంది. ఓటు వేసిన పౌరులకు ఆ సిరా ఎక్కడ తయారవుతోందోనన్న సందేహాలు ఉంటాయి.

మైసూర్లో పరిశ్రమ..

కర్ణాటకలోని మైసూర్లో గల రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యాన రంగులు వార్నీష్ పరిశ్రమ ఎన్నికల సమయంలో చేతి వేలికి వినియోగించే సిరాను తయారు చేస్తోంది. దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు జరిగే అసెంబ్లీ, లోక్‌సభ, స్థానిక సంస్థల ఎన్నికలకు ఇక్కడి నుంచే సిరా సరఫరా అవుతోంది. 1962 సార్వత్రిక ఎన్నికల నుంచి మైసూర్ పెయింట్స్ వార్నీష్ కర్మాగారం ఉత్పత్తి చేస్తున్న చెరిగిపోని సిరానే వినియోగిస్తున్నారు.



తొలుత లక్క.. ఆ తర్వాత పెయింట్లు

1937లో అప్పటి మైసూర్ మహారాజు నాల్మడి కృష్ణరాజు వడయార్ ఈ సిరా తయారీ కర్మాగారాన్ని స్థాపించారు. అప్పటి దీని పేరు మైసూర్ లాక్ అండ్ పెయింట్స్ వర్క్‌గా ఉండేది. 1989లో దీని పేరును మైసూర్ పెయింట్స్ అండ్ వార్నీస్ సంస్థగా మార్చారు. స్వాతంత్ర్యానికి ముందు వరకు మైసూర్ రాజులు స్వాధీనంలో ఉండేది. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం చేతుల్లోకి వెళ్లిపోయింది. ఇక్కడ తొలుత సీళు వేసుందుకు కావాల్సిన లక్క తయారీకి ఈ పరిశ్రమను స్థాపించారు. చెట్ల నుంచి వచ్చే జిగురు తీసుకొచ్చి దానికి ఇతర అటవీ ఉత్పత్తులను కలిపి లక్కగా మార్చి రాజముద్రను వేసేందుకు మైసూరు రాజులు ఉపయోగించేవారు. జిగురు సరఫరా తగ్గిపోవడంతో లక్కకు బదులుగా చెట్ల పసరు ఆధారంగా పెయింట్లు తయారీని ప్రారంభించారు. 1962లో ఒక ఓటరు పలుమార్లు ఓటు వేయకుండా నిరోధించేందుకు చెరిగిపోని సిరాను ఉత్పత్తి చేయాలని కేంద్ర నిర్ణయించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో నేషనల్ ఫిజికల్ లాబోరేటరీస్ ఫార్ములాతో సిరా ఉత్పత్తి బాధ్యతను ఈ కర్మాగారానికి అప్పగించారు.

ఈ సిరా ఎందుకు చెరగదంటే..

మొదట్లో ఓటేసిన వ్యక్తికి ఎడమచేతి చూపుడు వేలిపై సిరా చుక్కను పెట్టేవారు. 2008 ఫిబ్రవరి నుంచి ఓటర్ల ఎడమ చేతి వేలి గోరుపై సిరాను గీతగా పెడుతున్నారు. సిరాలో 7.25 శాతం సిల్వర్ నైట్రేట్ ఉన్నందున వెంటనే చెరిగిపోదు. ఈ సిరా నేరేడు పండు రంగులో ఉంటుంది.

పోలింగ్ వేళ... పుష్కరాల గోల

ప్రజాశక్తి- టెక్కలి

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నర్మదా పుష్కరాలు జరుగుతుండడంతో ఇరు పార్టీల నాయకులు ఆందోళన చెందుతున్నారు. ఈనెల 13న పోలింగ్ నిర్వహించనున్నారు. ఈ సమయంలోనే చాలామంది నర్మదా నది పుష్కరాలకు పయనమవుతుండడంతో ఓటింగ్ శాతం తగ్గిపోతుందేమోనన్న ఆందోళన పార్టీల నాయకులు వ్యక్తపరుస్తున్నారు. వేసవి సెలవులు కారణంగా పాఠశాలలకు సెలవులు ఇవ్వడంతో పిల్లలను తీసుకుని కొందరు గ్రామాలు వెళ్లిపోయారు. ఇందులో భాగంగా ఎన్నికల షెడ్యూల్ విడుదల కాకముందే ప్రయాణాలకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తిచేసుకున్నారు. ఇటువంటి సమయంలో ఎన్నికలు జరగడంతో నాయకులు ఓటర్ల కోసం ఆరాటపడుతున్నారు. నర్మదా పుష్కరాలూ ఈ సమయంలో జరుగుతుండడంతో చాలామంది యాత్రికులు పయనమవుతున్నారు. అయోధ్య రామాలయం దర్శనానికీ పయనమవుతున్నారు. ఇటువంటి క్రమంలో ఎన్నికలు రావడం, పోలింగ్ సమయం నాటికే పుష్కరాలూ ఉండడంతో చాలా మంది వెళ్లేందుకు సిద్ధమయ్యారు. దీంతో నాయకులు ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో ఎవరెవరు వెళ్తున్నారు, మరలా ఎప్పుడు వస్తారనే వివరాలను కార్యకర్తల ద్వారా నాయకులు సేకరిస్తున్నారు. పుష్కరాలకు వెళ్లినా పోలింగ్ సమయం నాటికి తప్పకుండా రావాలని, లేనిపక్షంలో సామాజిక తరగతిపరంగా తాము ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని వాపోతున్నారు.

ఎన్నికలు అంటేనే అందరికీ గుర్తుకొచ్చేది ఓట్లు. ఐదేళ్లు పాలించే నాయకుడిని ఎన్నుకోవాలంటే ఓటు హక్కు తప్పనిసరి. ఎన్నికలు వచ్చాయంటే చాలు ఓటర్ల జాబితాలో తమపేరు ఉందో లేదో అని అందరూ ఓసారి సరిచూసుకుంటారు. అయితే ఓటుహక్కు కలిగి ఉండి, వేలికి సిరా గుర్తు వేసుకుని పోలింగ్ బూత్ నుంచి తిరిగి బయటకు వచ్చేటప్పుడు ఓటరు మొహంలో ఎనలేని ఆనందం కనిపిస్తుంది. అదే కొత్త ఓటరైతే ఆ ఆనందం రెట్టింపు అవుతుంది. అయితే ఓట్లలో పలు రకాలు ఉంటాయని చాలామందికి తెలియదు. ఓట్లలో వివిధ రకాలు ఉంటాయి. వివిధ హోదాల్లో వీటిని వినియోగించుకోవచ్చు. ఒకసారి వాటిని పరిశీలిస్తే..

- ప్రజాశక్తి, శ్రీకాకుళం



ఓట్లు.. పలు రకాలు

సాధారణ ఓటు...

భారత రాజ్యాంగం 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కును కల్పించింది. ఇలా ఓటు హక్కును పొందినవారు తమకు నచ్చిన నేతకు ఓటు వేసుకునే అవకాశం ఉంది. బూత్‌లోకి వెళ్లి మామూలుగా ఓటు వేస్తే దాన్ని సాధారణ ఓటు అంటారు.

పోస్టల్ బ్యాలెట్

ఎన్నికలు సజావుగా కొనసాగాలంటే చాలామంది ఇందుకు విధులు నిర్వహించాల్సి ఉంటుంది. అధికారులు, ఉద్యోగులు, జర్నలిస్టులు ఓటు వేసేందుకు గ్రామాలకు, పట్టణాలకు వెళ్లి ఓటుహక్కును వినియోగించుకోలేరు. ఇందుకు ఎన్నికల సంఘం ఉద్యోగులు, అధికారుల కోసం పోస్టల్ బ్యాలెట్‌ను ప్రవేశపెట్టింది. పోస్టల్ బ్యాలెట్ ద్వారా నచ్చిన వారికి ఓటు వేసి ఎన్నికల అధికారులకు ముందుగానే పంపించవచ్చు.

సర్వీస్ ఓటు

దేశ రక్షణలో భాగంగా చాలామంది సైనికులు, పారామిలటరీ ఉద్యోగులు స్వరాష్ట్రానికి వెళ్లి ఓటుహక్కును వినియోగించుకోలేరు. తమకు నచ్చిన నాయకుడికి ఓటు వేసేందుకు వీలుగా ఎన్నికల సంఘం వీరికి వెసులుబాటు కల్పించింది. వీరిని సర్వీసు ఓటర్లుగా గుర్తించి.. వారి కోసం ప్రత్యేకంగా సర్వీసు ఓటును కల్పించింది. వీరు సర్వీస్‌లో ఉన్న ప్రాంతం నుంచే ఓటు వేయవచ్చు.

ప్రాక్సీ ఓటింగ్..

కేంద్ర నిఘా సంస్థలు, గూఢచారి సంస్థల సిబ్బంది తమ ఉనికిని మరెవరికి తెలియనీయకుండా గోప్యంగా ఉంటారు. వారు తన ప్రతినిధిగా మరెవరినైనా పంపించి ఓటు వేయవచ్చు. ఈ విధమైన ఓటు హక్కునే ప్రాక్సీ ఓటు హక్కు అంటారు. వారు స్థానికంగా లేనందున ఓటు వేసేందుకు ఒక ప్రతినిధిని అధికారులు అనుమతిస్తారు. వీరిని క్లాసిఫైడ్ సర్వీసు ఓటరుగా గుర్తిస్తారు. నియోజకవర్గం, పోలింగ్ బూత్ పరిధిలోని ప్రాక్సీఓటరు వివరాలపై ప్రిసైడింగ్ అధికారికి ముందే సమాచారం అందుతుంది. సర్వీసు ఓటరు తరపున వచ్చే ప్రాక్సీ ఓటరు ఆ పోలింగ్ బూత్ పరిధిలోని మిగతా ఓటర్ల మాదిరిగానే ఓటు వేస్తారు. అయితే సాధారణ ఓటరుకు కుడి చేతికి సిరాచుక్క పెడితే.. ప్రాక్సీ ఓటరుకు మధ్య వేలికి చుక్క పెడతారు. ఏమంటే.. ఆయన తన సొంత ఓటు వేసినప్పుడు చూపుడు వేలికి సిరాచుక్క పెట్టాల్సి ఉంటుంది. కాగా, ప్రాక్సీ ఓటరు తన ఓటు కాక ఒకరికి మాత్రమే ప్రాక్సీగా ఓటు వేయడానికి అవకాశం ఉంటుంది.

టెండర్ ఓటు

ఓటరు ఓటు వేయడానికి వచ్చేసరికి అతడి ఓటు ఇంకెవరో వేసిన సందర్భాలు ఉంటాయి. అయితే సదరు ఓటరు వివరాలను ప్రిసైడింగ్ అధికారి పరిశీలించి.. వాస్తవంగా ఓటు వేయలేదని నిర్ధారణకు వస్తే.. ఇవిఎం ద్వారా కాకుండా బ్యాలెట్ పేపరు ద్వారా ఓటుకు అవకాశం కల్పిస్తారు. దీనినే టెండర్ ఓటు అంటారు. ప్రతి పోలింగ్ బూత్‌కు పార్లమెంట్, శాసనసభకు సంబంధించి 20 చొప్పున బ్యాలెట్ పేపర్లు అందుబాటులో ఉంచుతారు. ఓటు వేశాక కవర్‌లో పెట్టి ప్రిసైడింగ్ అధికారికి అందజేస్తే.. దాని వెనుక టెండర్ బ్యాలెట్ అని రాస్తారు.

ఛాలెంజ్ ఓటు

ఓటు గుర్తింపు విషయంలో అధికారులకు సందేహం కలిగినా, ఏజెంట్లు అభ్యంతరం చెప్పినా సదరు ఓటరు తన గుర్తింపును చాలెంజ్ చేసి రుజువు చేసుకోవాలి. ఉదాహరణకు.. ఒక వ్యక్తి ఓటు వేయడానికి వచ్చినప్పుడు అతడి పేరు తప్పు చెబుతున్నాడని ఏజెంట్ అభ్యంతరం చెబితే ఓటరు, ఏజెంట్‌ను ప్రిసైడింగ్ అధికారి వద్దకు పంపుతారు. అభ్యంతరం చెప్పి ఏజెంట్ నుంచి రూ.2 చాలెంజ్ ఫీజు తీసుకుని ఓటరు వద్ద ఉన్న ఇతర గుర్తింపు వివరాలు అధికారులు పరిశీలిస్తారు. అప్పటికీ సంతృప్తి చెందకపోతే స్థానిక బిఎల్‌డిని పిలిచి ఆరా తీస్తారు. ఓటరు జాబితాలో ఉన్న పేరు సరైందే అయితే.. వయసు, తండ్రి పేరు, చిరునామా లాంటి విషయాల్లో తేడా ఉన్నా పెద్దగా పట్టించుకోరు. అప్పుడు ఏజెంట్, ఓటరు ఇద్దరిలో ఎవరి వాదన సరైందని తేలితే వారిని వదిలి మిగతా వారికి ప్రిసైడింగ్ అధికారి మొదటిసారి హెచ్చరిక జారీ చేస్తారు. లేదా ఏజెంట్, ఓటరును అక్కడే పోలీసులకు అప్పగించొచ్చు. ఇక ఏజెంట్ చాలెంజ్ చేస్తే అతడిని బయటకు పంపించే అధికారం ప్రిసైడింగ్ అధికారికి ఉంటుంది.

పోలింగ్ స్టేషన్‌లోకి వీరికే ప్రవేశం

పోలింగ్ కేంద్రాల్లోకి కొంతమందికే ప్రవేశం కల్పిస్తూ ఎన్నికల సంఘం ఆదేశాలిచ్చింది. ఎన్నికల పరిశీలకులు, అభ్యర్థి, ఎన్నికల ఏజెంట్, పోలింగ్ సిబ్బంది, పోలింగ్ ఏజెంట్లు, ఓటరుతో వచ్చే పసిబిడ్డ, సెక్టార్, ఆఫీసర్ మైక్రో అబ్జర్వర్, వెబ్ కాస్టింగ్, ఎలక్షన్ కమిషన్‌తో అనుమతించిన విలేకరులు, వీడియో గ్రాఫర్ మాత్రమే అనుమతి ఉంటుంది. పోలింగ్ ఆఫీసర్‌కు మినహా మిగతా ఎవరికీ పోలింగ్ కేంద్రంలోకి ఫోన్‌ను అనుమతించరు.

వైసిపి పాలనలో పంచాయతీలు నిర్వీర్యం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

పంచాయితీ నిధులను పక్కదారి పట్టించి సర్పంచ్‌లను ఉత్సవ విగ్రహాలుగా మార్చి, గ్రామాలను అభివృద్ధికి దూరం చేసిన వైసిపి నేతలకు ఓటుతో శిక్షించాలని నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు గొండు స్వాతి అన్నారు. గార మండలం కొమరవానిపేట పంచాయితీ, కొర్లం పంచాయతీలోని సీతంపేట, కుమ్మరివానిపేట, కొర్ను పంచాయతీలోని యాతపేట గ్రామాల్లో సోమవారం నిర్వహించిన ప్రజాగళం, బాబు సూపర్ సిక్స్ పథకాల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్ సతీమణి, తెలుగు మహిళ నియోజకవర్గ



మాట్లాడుతున్న స్వాతి

అధ్యక్షురాలు గొండు స్వాతి పాల్గొన్నారు. గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలు, మేనిఫెస్టోను వివరించారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే వైసిపి లక్ష్యం



సరుబుజ్జిలి : ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తున్న సీతారాం

ప్రజాశక్తి- బూర్జ

పేదలకు సేవ చేయడమే కాకుండా వారి సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. సోమవారం మండలంలోని లక్కుపురం, పనుకుపర్త గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజలకు సేవ చేసే పార్టీ ఏదైనా ఉందంటే అది వైసిపితోనే సాధ్యమన్నారు. మనం వేసే ఓటు ఒక నమ్మకాన్ని, ధైర్యాన్ని భరోసా ఇచ్చేలా ఉండాలన్నారు. వైసిపి ప్రభుత్వం అమలు చేసిన నవరత్నాల్లో అమ్మ ఒడి, జగనన్న విద్యా దీవెన, ఆసర వంటి పథకాలతో పాటు రైతు భరోసా ప్రజలకు ఎంతో మేలు జరిగిందన్నారు. ముఖ్యంగా ఆమదాలవలస నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశామన్నారు. అలాగే బూర్జ మండలంలో ఎన్నో దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర టిట్కో డైరెక్టర్ కె.గోవిందరావు, జెడ్‌పిటిసి బి.రామారావు, ఎంపిపి కె.దీప, వైస్ ఎంపిపి బుడుమూరు సూర్యారావు, కె.కృష్ణం నాయుడు, సర్పంచ్ వి.విజయలక్ష్మి, ఎంపిటిసి గుమ్మిడి రాంబాబు, డిసిఎంఎస్ మెంబర్ జల్లు బలరాం నాయుడు, నాగేశ్వరరావు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సరుబుజ్జిలి: మండలంలోని ఇసకలపాలెం, సుబ్బపేట, యరగాం, చిన్న కాగితాపల్లి, శాస్త్రుల పేట, వీరభద్రపురం, లొద్దల కాగితాపల్లి, బురిడీవలస గ్రామాల్లో స్పీకర్ తమ్మినేని సీతారాం ఇంటింటా ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు కెవిజి సత్యనారాయణ, సురవరపు నాగేశ్వరరావు, బెవర మల్లేశ్వరరావు, బద్రి రామారావు, పేడాడ చిరంజీవి, మూడడ్ల రమణ తదితరులు పాల్గొన్నారు.

'సూపర్ సిక్స్'పై ప్రచారం



పొందూరు : ప్రచారం చేస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి- పొందూరు

మండలం కోటిపల్లి, మజ్జిలపేటలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కూన రవికుమార్ సతీమణి, మాజీ ఎంపిపి కూన ప్రమీల ఆధ్వర్యంలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు చిగులపల్లి రామ్మోహన్, ఉపాధ్యక్షుడు బాడాన శేషగిరి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ కూన వెంకట సత్యనారాయణ, మాజీ ఎఎంసి చైర్మన్ అన్నెపు రాము, జిల్లా తెలుగు యువత కార్యదర్శి బలగ శంకర్ భాస్కరరావు, మాజీ ఎంపిటిసి ప్రతినిధి రమణ, టిడిపి నాయకులు దుంపల సన్యాసిరావు, రామారావు, అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

ఆమదాలవలస: జగన్ చేతకానితనంతో రాష్ట్రం అతలాకుతల మైందని టిడిపి మండల నాయకులు తమ్మినేని చంద్రశేఖర్, నూక రాజు, సనపల ఢిల్లేశ్వరరావు అన్నారు. మండలంలో రామచంద్రాపురం, పొన్నాంపేటలో ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పోస్టర్లు పంపిణీ చేసి పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపిటిసి గొర్లె సూర్యం, నేతింటి జ్యోతి, తమ్మినేని అమర్నాథ్, బత్తుల బుజ్జి, గుజ్జల లక్ష్మణరావు, ఇప్పిలి సత్య న్నారాయణ, సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానానికి యువత తోడ్పాటు



రోగి కుటుంబసభ్యులకు రక్తం అందజేస్తున్న సిబ్బంది

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

వేసవి దృష్ట్యా బ్లడ్ బ్యాంక్‌లో రక్త నిల్వలు తక్కువగా ఉన్నాయని, మరోవైపు రోడ్డు ప్రమాదాలు, గర్భిణీలు, చిన్నపిల్లలకు, తలసేమియా, సికెల్ సెల్ వ్యాధి గ్రస్తులకు రక్తం అందక ఇబ్బందులు పడుతున్నారని న్యూబ్లడ్‌బ్యాంకు మేనేజర్ టి.మణికంఠరావు పేర్కొన్నారు. యువత పెద్దసంఖ్యలో స్వచ్ఛంద రక్తదానం చేయాలన్నారు. ఇప్పటికే నగరంలో ఉన్న స్వచ్ఛంద సంస్థలను అభ్యర్థించడం జరిగిందని, మహాలక్ష్మి నగర్ కాలనీకి చెందిన ఎల్. కృష్ణారావు స్పందించి రక్తదానం చేయడంతో ఇద్దరికి ఉపయోగ పడిందన్నారు. ఈ సందర్భంగా కృష్ణారావును ఆయన అభినందించారు.

టిడిపితోనే గ్రామాల అభివృద్ధి



ప్రచారం చేస్తున్న పార్వతి తదితరులు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

టిడిపి హయాంలో కుగ్రామాలు సైతం అభివృద్ధి చెందాయని, పెద్దఎత్తున సిమెంటు రోడ్లు, కాలువలు, విద్యుత్ దీపాలు, తాగునీటి వంటి మౌలిక వసతులు కల్పించడం జరిగిందని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్ సోదరి పార్వతి అన్నారు. గార మండలం తూలుగు పంచాయితీ పరిధిలో కొయ్యాన జగదీష్ ఆధ్వర్యాన సోమవారం నిర్వహించిన ప్రజాగళం బాబు సూపర్ సిక్స్ పథకాల ప్రచార కార్యక్రమంలో ఆమె హాజరయ్యారు. ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలతో పాటు అన్ని వర్గాలు, అన్ని రంగాల అభివృద్ధికి, రాష్ట్ర పురోభివృద్ధికి ఉమ్మడి మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించారు. ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమమా? జన్మభూమి కమిటీలా?

ప్రజాశక్తి- కోటబొమ్మాళి

జన్మభూమి కమిటీలు చేసే అరాచకాలు కావాలా, ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఇచ్చే సంక్షేమ పథకాలు కావాలో మీరే తేచ్చుకోవాలని టెక్కలి నియోజకవర్గ వైసిపి అసెంబ్లీ అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని లఖందిడ్డి, గంగరాం, యలమంచిలి, జర్జంగి, శ్రీజగన్నాథపురం, సరియా బొడ్డపాడు, నారాయణవలస, సౌడాం, విశ్వనాథపురం పంచాయతీల్లో సోమవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిఎం జగన్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే మమ్మల్ని గెలిపిస్తాయని అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి రోణంకి ఉమామల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు నూక సత్యరాజు, వైస్ ఎంపిపిలు దుక్క రోజా, బోయిన నాగేశ్వరరావు, అన్నెపు రామారావు, బొడ్డు అప్పన్న, గడ్డవలస నాగభూషణరావు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న దువ్వాడ శ్రీనివాస్

అభివృద్ధిని గాలికొదిలేసిన వైసిపి

ప్రజాశక్తి- బూర్జ

వైసిపి ఐదేళ్ల పాలనలో అభివృద్ధి గాలికి వదిలేసిన ఘనత వైసిపి ప్రభుత్వానిదేనని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కూన రవికుమార్ అన్నారు. సోమవారం మండలంలోని కలిగాం, అన్నమయ్య పేట, గుత్తావల్లి, లాభాం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి పాలనలో పేదవారికి ఎక్కడా న్యాయం జరగలేదన్నారు. బిజెపి, జనసేన, టిడిపి కూటమితో రాష్ట్రాభివృద్ధికి కృషి చేయడం జరుగు తుందన్నారు. అంతకు ముందు ఇంటింటికి వెళ్లి తనను గెలిపించాలని కోరారు. మాజీ ఎమ్మెల్సీ విశ్వప్రసాద్, మాజీ జెడ్‌పిటిసి ఆనెపు రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు వి.సీతారాంబాబు నాయుడు, నాగేందర్ పాల్గొన్నారు.

మళ్లీ సంక్షేమ ఫలాలు పొందాలి

ప్రజాశక్తి- లావేరు

రాష్ట్రంలో మళ్లీ రెండోసారి వైసిపిని గెలిపించి సంక్షేమ పథకాలు పొందాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే, విజయనగరం ఎంపీ భార్యలు ప్రజలను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఎమ్మెల్యే భార్య గొర్లె పరిమళ, ఎంపీ భార్య బెల్లాన శ్రీదేవిలు కోరారు. పెదరావుపల్లి, గుంటుకపేట, చిన్నయ్యపేట పంచాయతీల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిపక్ష టిడిపి, బిజెపి, జనసేన పార్టీల కల్లబొల్లి మాటలు నమ్మకుండా వైసిపికి వెన్నుదన్నుగా నిలవాలని కోరారు. ఎమ్మెల్యేగా కిరణ్ కుమార్‌ను, ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్‌ను ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి రొక్కం బాలకృష్ణ, జెడ్‌పిటిసి మీసాల సీతంనాయుడు, జెసిఎస్ ఇన్‌ఛార్జి శ్రీనివాసరావు, కలిశెట్టి భాస్కరరావు, నడిమింటి కుమారి, మానస తదితరులున్నారు.

సిఎం హెలీప్యాడ్ పరిశీలన

ఇచ్ఛాపురం : ఈ నెల 7న మధ్యాహ్నం చేపట్టనున్న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి రోడ్ షోకు సంబంధించి ఏర్పాటు చేస్తున్న హెలీప్యాడ్‌ను వైసిపి నాయకులు సోమవారం పరిశీలించారు. కార్యక్రమంలో ఇంటలిజెన్స్ డిఎస్‌పి రాంబాబు, ఎమ్మెల్సీ నర్తు రామారావు, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్, పార్టీ పరిశీలకులు చింతాడ రవికుమార్, నర్తు నరేంద్ర యాదవ్, పిలకా సంతోష్, ప్రతి అన్వేష్, చాట్ల లోహిదాసురెడ్డి పాల్గొన్నారు.

వైసిపిలో పలువురు చేరిక

నరసన్నపేట: జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేయ డానికి, ధర్మాన కృష్ణదాస్‌ను ఎమ్మెల్యేగా గెలిపించడానికి కృషి చేస్తామని మండలంలోని పిన్నింటిపేట ఆటో స్టాండ్ డ్రైవర్లు స్పష్టం చేశారు. నరసన్నపేట పార్టీ కార్యాలయంలో డ్రైవర్లతో సుమారు 50 కుటుంబాలు సోమవారం వైసిపి లోకి చేరి మద్దతు ప్రకటించారు. వీరికి బిసిసెల్ రాష్ట్ర జోనల్ ఇన్‌ఛార్జి ధర్మాన కృష్ణచైతన్య దుశ్శాలువ కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. సిఎం విడుదల చేసిన మేనిఫోస్టోకు ఆకర్షించి పార్టీలో చేరుతున్నామని తెలిపారు.

'టిడిపితోనే యాదవులు'

ఇచ్ఛాపురం: టిడిపి ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు రాష్ట్రంలో 90 శాతం మంది యాదవులంతా అందులోనే ఉన్నారని టిడిపి యాదవుల పట్టణ అధ్యక్షులు కాళ్ల ధర్మారావు అన్నారు. సోమవారం విలేకరులతో మాట్లాడు తూ విద్యను అభ్యసించిన యాదవ యువకులకు టిడిపి సిద్ధాంతాలు నచ్చుతాయని అన్నారు. జిల్లాలో యాదవులు ఎక్కువ మంది ఉన్నారని అన్నారు. యాదవులకు ప్రత్యేక గుర్తింపు ఇస్తామని పార్టీ అధిష్టానం స్పష్టమైన హామీ ఇచ్చిందన్నారు. టిడిపి బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థి బెందాళం అశోక్‌ను, ఎంపీ అభ్యర్థి కింజరాపు రామ్మోహన్ నాయుడుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

టిడిపిలోకి మంత్రి అనుచరుడు

పలాస: టిడిపిలోకి మంత్రి అప్పలరాజు అనుచరుడు, 23వ వార్డు వైసిపి ఇన్‌ఛార్జి గూన మన్మథరావు టిడిపిలోకి చేరారు. స్థానిక టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి గౌతు శిరీష సోమవారం కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మన్మథరావు మాట్లాడు తూ నమ్ముకున్నాళ్లకు దారుణంగా వంచించడం మంత్రిగా పరిపాటిగా మారిందన్నారు. శిరీష హయాంలో అభివృద్ధి జరుగుతుందని ఉద్దేశంతో టిడిపిలో చేరారని అన్నారు.



ప్రచారం చేస్తున్న అచ్చెన్నాయుడు

ఆదరించండి... అభివృద్ధి చేస్తా

ప్రజాశక్తి- నందిగాం

రానున్న ఎన్నికల్లో గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. మండలంలోని కొండతెంబురు, బడగాం, ఎన్.బదగాం, పెద్దినాయుడుపేట, సవరబాణాపురం, ఆనందపురం, హరిదాసుపురం, పి.వి.పురం గ్రామాల్లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పి.అజయకుమార్, ఎం.సింహాచలం, బి.బాబూరావు, పైలా రమేష్‌నాయుడు పాల్గొన్నారు.

8న ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ఈశ్వర్ ఆర్ట్స్ అండ్ డిజిటల్స్, ఆరోహి కళాక్షేత్రం సంయుక్తంగా ఈ నెల 8న నగరంలో కలెక్టర్ బంగ్లా వద్ద మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు చోడవరం ఈశ్వరరావు, పెంకి నాగేశ్వరరావులు ప్రకటన విడుదల చేశారు. ఓటు వేయడం ఆవశ్యకతపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొని ముగ్గులు వేసే మహిళలు రాజకీయ ముద్రలు, ముఖచిత్రాలు, సంక్షేమ పథకాల గుర్తులు లేకుండా ఎన్నికల్లో ఓటు వేసే విధానం ఇతర అంశాల పట్ల అవగహన కలిగించే రీతిలో ఉండాలన్నారు. ఈ పోటీల్లో విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ, కన్సోలేషన్ బహుమతులు అందజేస్తామని తెలిపారు. పోటీల్లో పాల్గొనే వారు తప్పనిసరిగా రంగులు తెచ్చుకోవాలన్నారు. అలాగే 9న ఓటుపై అవగాహన కల్పించేందుకు వ్యాసరచన పోటీలు, 10న ఓటు ఎందుకు వెయ్యాలి అనే అంశంపై చిత్రలేఖనం పోటీలు జిల్లా గ్రంథాలయంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.

సుపరిపాలనే పిరమిడ్ పార్టీ లక్ష్యం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

సుపరిపాలన అందించడమే పిరమిడ్ పార్టీ లక్ష్యమని, పార్టీ అభ్యర్థులను ప్రజలు గెలిపించాలని పార్లమెంట్ అభ్యర్థి బొమ్మాళి తిరుపతిరావు కోరారు. సోమవారం నగరంలోని పార్టీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. సరికొత్త రాజకీయ వ్యవస్థను స్థాపించి ప్రజలకు సత్యవంతులుగాను, సుపరిపాలకులుగాను ఎంచుకునేందుకు వీలు కల్పించినట్టు తెలిపారు. రాబోయే సాధారణ ఎన్నికల్లో 175 అసెంబ్లీ, పదిహేను లోకసభ స్థానాలకు పిరమిడ్ పార్థి ఆఫ్ ఇండియా పోటీ చేస్తుందని తెలిపారు. సమావేశంలో అసెంబ్లీ అభ్యర్థి కారి లక్ష్మణ, నరసన్నపేట అభ్యర్థి మైలపల్లి జగదీష్, ఆమదాలవలస అభ్యర్థి ముద్దాడ మధుసూదనరావు, ఎచ్చెర్ల అభ్యర్థి కోనేటి నీలాచలంలు హాజరయ్యారు.

బెలమాంలో విస్తృత ప్రచారం

ఆమదాలవలస: మండలంలోని బెలమాంలో స్వతంత్ర అభ్యర్థి సువ్వారి గాంధీ తరపున ఆమె భార్య మాజీ ఎంపిపి సువ్వారి దివ్య, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ సువ్వారి సువర్ణ ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి గాంధీని గెలిపించాలని పోస్టర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు స్వతంత్ర అభ్యర్థి గాంధీకి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. అవినీతి, అరాచక నాయకులను తరిమికొట్టాల్సిన సమయం ఆసన్న మైందన్నారు. కార్యక్రమంలో గాంధీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

గొప్పిలి మాజీ సర్పంచ్ మృతి

మెళియాపుట్టి: మండలంలోని గొప్పిలికు చెందిన మాజీ సర్పంచ్ మాలతి జయరాం (55) ఆదివారం రాత్రి గుండె పోటుతో మృతి చెందాడు. 2006లో సర్పంచ్‌గా ఎన్నిక గ్రామాభివృద్ధికి కృషి చేశారు. మండల తూర్పుకాపు సంఘం అధ్యక్షునిగా కూడా పనిచేశారు. ఈయన భార్య 2013లో సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. పనిచేసారు. ఈయనకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈయన మృతిపై వైసిపి మండల కన్వీనర్ పల్లి యోగి, సర్పంచ్ పల్లి జయసుధ, ఎంపిటిసి కొల్లాన ఇందిరాదేవి సంతాపం వ్యక్తం చేశారు.

సిఎం సభకు ఏర్పాట్లు

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

ఇచ్ఛాపురం పట్టణంలో ఈ నెల 7న జరగనున్న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి రోడ్డు షోకు ఏర్పాట్లు ముమ్మరం చేశారు. రీజినల్ కో-ఆర్డినేటర్ మజ్జి శ్రీను నేతృత్వంలో రోడ్ షోకు కమిటీ సభ్యులు పూర్తి బాధ్యతలు తీసుకున్నారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాలు, మున్సిపాలిటీ నుంచి భారీ స్థాయిలో జనసమీకరణకు సంబంధించిన సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మీడియాను దూరంగా పెట్టారు. ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్, ఎమ్మెల్సీ రామారావు, మాజీ ఎమ్మెల్యేలు నరేశ్ కుమార్ అగర్వాల్, పిరియా సాయిరాజ్ ఆధ్వర్యాన ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించి సభను విజయవంతం చేయాలని సూచనలు చేశారు. జన సమీకరణలో ఎక్కడా తగ్గకుండా తరలించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణంలో విద్యుత్ సబ్‌స్టేషన్ వెనుక సిఎం హెలికాప్టర్ దిగేందుకు చర్యలు చేపట్టారు. మంగళవారం మధ్యాహ్నం హెలీఫ్యాడ్ వద్ద దిగుతారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్ ద్వారా మున్సిపల్ కార్యాలయం కూడలి వద్ద వరకు చేరుకొని ప్రజలను ఉద్దేశించి కొద్దిసేపు ప్రసంగిస్తారు.



ప్రచారం చేస్తున్న వెంకన్న చౌదరి

వెంకన్న చౌదరి ప్రచారం

ప్రజాశక్తి- పలాస

పలాస నియోజకవర్గ టిడిపి అసెంబ్లీ అభ్యర్థి గౌతు శిరీష గెలుపు కోసం ఆమె భర్త యార్లగడ్డ వెంకన్నచౌదరి సోమవారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. తన సతీమణికు ఒక్క అవకాశం కల్పించాలని విన్నవించారు. మండలంలో బంటుకొత్తూరు, నీలభద్ర, కేశుపురం, అమలకుడియా, పూర్ణభద్ర గ్రామాల్లో ఇంటింటా ప్రచారం చేపట్టారు. చంద్రబాబు అమలు చేయనున్న సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శిరీషను గెలిపిస్తే పలాస నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. రాజకీయాలపై అవగాహన ఉందని, ప్రజల సమస్యలపై పోరాటం చేసే సామర్థ్యం ఉందని అన్నారు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి తన సతీమణిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వజ్జ బాబూరావు, పి.విఠలరావు, గాలి కృష్ణారావు, గురిటి సూర్యనారాయణ, దువ్వాడ సంతోష్‌కుమార్, వంకల కూర్మారావు, వి.యాదగిరి పాల్గొన్నారు.

శ్రీరాములు మృతికి సంతాపం

సోంపేట : తొలితరం సిపిఎం నాయకులు బమ్మిడి శ్రీరాములు మృతిపై మండలంలోని మామిడిపల్లికి చెందిన పాతిని కృష్ణమూర్తి సంతాపం తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనతో కలిసి పనిచేసిన రోజులను నెమరు వేసుకున్నారు. ప్రమాణాలు పాటిస్తూ ఎన్నో త్యాగాలు చేసిన నిఖార్సయిన నాయకులు శ్రీరాములు అని అన్నారు.

పరామర్శ

పలాస :వజ్రపుకొత్తూరు మండలం నగరంపల్లికి సిపిఎం నాయకులు బమ్మిడి శ్రీరాములు అనారోగ్యంతో మృతి చెందడంతో వంకల రాజారావు, కుత్తుం వినోద్‌కుమార్ పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

ప్రజాశక్తి- కవిటి

కవిటిలో కొత్తగా ఏర్పాటు చేసిన సబ్ స్టేషన్ కోసం రాజపురం నుంచి వేస్తున్న 33 కెవి లైన్ పనుల నిమిత్తం మంగళవారం ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఇఇ జి.ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. 11 కెవి కవిటి టౌన్ లైన్ మైంటేనెన్స్ పనులు చేపట్టనున్న నేపథ్యంలో కవిటి, కవిటికొత్తూరు, రాజపురం, చండిపుట్టుగ, గొండ్యాలపుట్టుగ, ప్రగడపుట్టుగ, రామయ్యపుట్టుగ గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నామని తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఆఫ్‌షోర్ రిజర్వాయరు పూర్తి చేస్తాం



ప్రచారంలో మాట్లాడుతున్న గౌతు శిరీష

పలాస : టిడిపి ప్రభుత్వంలో ఆఫ్‌షోర్ రిజర్వాయరు 50 శాతం పనులు చేపట్టామని, వైసిపి ప్రభుత్వం ఈ ఐదేళ్లలో తట్టెడు మట్టి వేయలేదని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గౌతు శిరీష అన్నారు. మండలంలోని కిష్టుపురం, గరుడఖండి, పాతజగదేవుపురం గ్రామాల్లో సోమవారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదన్నారు. రూ.700 కోట్ల వ్యయంతో నిర్మించిన తాగునీటి పథకం ద్వారా చాలా గ్రామాలకు నీరే సరఫరా కావడం లేదన్నారు. పూర్తిస్థాయిలో సిసి రోడ్లు, కాలువలు నిర్మాణం చేపట్టలేకపోయారన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన మొట్టమొదటి సంతకం డిఎస్‌సిపై పెడతారన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించే వరకు నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు. మహిళలకు ఆర్‌టిసి బస్సుల్లో ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. ఏడాదిలో మూడు గ్యాస్ సిలిండర్ల ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు. భూ హక్కు చట్టం రద్దు చేస్తామని చెప్పారు. రానున్న ఎన్నికల్లో పలాస ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు, ఎంపీ అభ్యర్థిగా రామ్మోహన్ నాయుడుకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిటిసి మాజీ సభ్యులు బూరెల మాధవి, బూరెల కృష్ణంరాజు, దువ్వాడ సంతోష్‌కుమార్, సాసుమాన చంద్రమౌళి, సాసుమాన రామారావు, సాసుమాన రామయ్య, నాయుడు, శిష్టి మురళి, సంతోష్‌కుమార్ పండా, మాజీ సర్పంచ్ నిమ్మాడ సరస్వతి, నిమ్మాడ బాబూరావు పాల్గొన్నారు.

బిజెపితో జత కట్టే పార్టీలను ఓడించాలి

ప్రజాశక్తి- పలాస

మతతత్వ బిజెపితో జత కట్టిన వైసిపి, టిడిపి, జనసేన పార్టీలను ఓడించి భారత రాజ్యాంగాన్ని కాపాడాలని నియోజకవర్గంలో సిపిఐఎంఎల్ లిబరేషన్ పార్టీ అభ్యర్థి పోతనపల్లి కామేశ్వరరావు అన్నారు. మండలంలోని పొత్తంగి, సిరిపురం, బెల్లుపట్టియా గ్రామాల్లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ఎర్ర జెండా పార్టీ నుంచి పోటీ చేస్తూ నియోజకవర్గం మొత్తం గ్రామాలన్నీ తిరుగుతున్నానని అన్నారు. పాలక పార్టీలు జనరంజక నినాదాలతో మభ్యపెట్టి ప్రజలను మోసగిస్తున్నారని అన్నారు. నిరుద్యోగ సమస్య విపరీతంగా పెరిగిందన్నారు. ధరలు ఆకాశానికి అంటుతున్నాయన్నారు. దశాబ్దాల కాలంగా సాగునీరు కోసం అనేక ఉద్యమాలు జరిగిన ప్రాంతం మందస మండలమని అన్నారు. రైతాంగ ఉద్యమం వీర గున్నమ్మ జమీందారీ వ్యతిరేక పోరాటాలు, సర్దార్ గౌత లచ్చన్న కాలం నాటి ఉద్యమాలు ఎన్ని జరిగినా రైతాంగానికి సాగునీరు సమస్య కలగానే మిగిలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గం నాలుగు పక్కల నుంచి పైడిగం ప్రాజెక్టు, మహేంద్ర తనయా, కళింగ దళ్, డబార్సింగ్, సునాముది వంటి జీవధారలు ఉన్నా.. వాటిని ఉపయోగించే పరిస్థితుల్లో లేరని అన్నారు. సిపిఐఎంఎల్ లిబరేషన్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, మూడు నక్షత్రముల జండా గుర్తుకు బలపరిచి ప్రజా ఉద్యమ పునాదికి బాటలు వేయమని కోరారు. కార్యక్రమంలో తామడ సన్యాసిరావు, కోటేష్, అప్పారావు, రాజారావు, కైలాస్, గుజుడు కౌశిక్, దున్న శ్రీనివాస్ పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న కామేశ్వరరావు

మంత్రి సతీమణి ప్రచారం



ప్రచారం చేస్తున్న శ్రీదేవి

ప్రజాశక్తి- మందస

పశుసంవర్ధకశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు గెలుపు కోసం ఆయన సతీమణి సీదిరి శ్రీదేవి సోమవారం విస్తృత ఎన్నికల ప్రచారం చేపట్టారు. మండుటెండలను లెక్కల చేయకుండా ఇంటింటికీ వెళ్లి తనకు భర్తకు మరో అవకాశం కల్పించాలని, పలాస నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తారని అన్నారు. మండలంలోని బిన్నలమదనాపురం, డబారు, వరదరాజపురం గ్రామాల్లో పర్యటించి సిఎం జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో ఎంపిపి డొక్కరి దానయ్య, జెడ్‌పిటిసి చంద్రమ్మ, చింతాడ గణపతి పాల్గొన్నారు.

అశోక్ సతీమణి ప్రచారం

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

టిడిపితో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే బెందాళం అశోక్ సతీమణి నీలోత్పల అన్నారు. మండలంలోని ధర్మపురం, బాలకృష్ణాపురం గ్రామాల్లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీ వద్దకు వెళ్లి ప్రచారం చేశారు. టిడిపి అమలు చేయనున్న సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఢిల్లీరావు, ఎస్.సహదేవ్, కామేష్, నరేంద్ర, యువరాజ్ పాల్గొన్నారు.



కూలీలతో మాట్లాడుతున్న నీలోత్పల

టిడిపి నాయకుల ప్రచారం



ప్రచారం చేస్తున్న మహిళలు

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గౌతు శిరీష, ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయులను గెలిపించాలని నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షులు పుచ్చ శోభారాణి కోరారు. మండలంలోని బొడ్డపాడు పంచాయతీ తోటపల్లి, కొల్లిపాడు, కుర్మనాథపురం, తుంబవానిపేట, గార్లంవానిపేట గ్రామాల్లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. కార్యక్రమంలో మండల మాజీ విప్ కర్ని దిల్లేశ్వరి, సైని వరలక్ష్మి, కర్ని సంధ్య, చింత కీర్తి, గొర్లె ఆరుద్ర, గర్తం జ్యోతి, డొక్కరి పుష్పాలత, కీలు నిరోష తదితరులు పాల్గొన్నారు.



పరిశీలిస్తున్న నూరుల్ కమర్

సజావుగా హోం ఓటింగ్

టెక్కలి : వికలాంగులు, నడవలేని స్థితిలో ఉన్న వారికి, వృద్ధులకు ఓటు హక్కు కల్పించాలనే ఉద్దేశంతో ఎన్నికల కమిషన్ సూచనల మేరకు ఏర్పాటు చేసిన హోం ఓటింగ్ విధానం టెక్కలిలో సోమవారం సజావుగా సాగింది. టెక్కలి నియోజకవర్గ పరిధిలోని టెక్కలి, సంతబొమ్మాళి, కోటబొమ్మాళి, నందిగా మండలాలకు సంబంధించి 26 మంది ఓటర్లు హోం ఓటింగ్‌కి దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో ఇద్దరు ఇప్పటికే మృతి చెందారు. దీంతో 24 మంది హోం ఓటింగ్‌లో పాల్గొన్నారు. ఇంటి వద్దకే బ్యాలెట్ పేపర్‌ని తీసుకెళ్లి ఓటు వేయించే విధానాన్ని సిబ్బంది చేపట్టారు. హోం ఓటింగ్ ప్రకియను ఎన్నికల రిటర్నింగ్ అధికారి నూరుల్ కమర్ దగ్గరుండి పర్యవేక్షించారు.

మూడో రోజు 112 ఓట్లు

పలాస : పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ మూడు రోజు 112 ఓట్లు పోలైనట్లు ఎన్నికల అధికారి ఎం.సురేష్ తెలిపారు. ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉద్యోగులు తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకున్నారని అన్నారు. పోలింగ్ కేంద్రం వద్ద గట్టి బందోబస్తును పోలీసులు నిర్వహించారని చెప్పారు. మూడో రోజు పోలైన పోస్టల్ బ్యాలెట్ బాక్సులను అభ్యర్థుల ప్రతినిధుల సమక్షంలో సీల్ చేసి, స్ట్రాంగ్ రూమ్‌కు తరలించారు. అనంతరం మాట్లాడుతూ మొదటి రోజు 756, రెండో రోజు 934, మూడో రోజు 112 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పోయినట్లు తెలిపారు.



ప్రచారం చేస్తున్న విజయ

ఒక్క అవకాశం ఇవ్వండి

కవిటి: వచ్చే ఎన్నికల్లో ఇచ్ఛాపురం నియోజకవర్గం నుంచి వైసిపి అభ్యర్థిగా పోటీచేస్తున్న తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని పిరియా విజయ కోరారు. మండలంలోని దూగానపుట్టుగలో పార్టీ శ్రేణులతో కలిసి సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గత ఎన్నికల్లో తమని ఆదరించకపోయినా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశామని, ఈసారి ఆదరించి అక్కున చేర్చుకుంటే అందరికీ అండగా ఉంటామని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు దూగాన భద్రాచలం, ఎస్.పి.నారాయణస్వామి, వైస్ ఎంపిపి కర్రి గోపయ్య, వైస్ సర్పంచ్ పి.మోహనరావు, ఎ.మాధవరావు, రుద్రయ్య, ధర్మారావు, గణపతి, నారాయణ పాల్గొన్నారు.

టిడిపిలోకి వంద కుటుంబాలు

పాతపట్నం : పాతపట్నం నియోజకవర్గం హిరమండలం మండలం శుభలయకు చెందిన వైసిపి నాయకులు బొడ్డు ప్రసాద్, ఎర్ర భాష, గేదెల రాము, షేక్ భాష, షేక్ పకీర్, గుర్రాల కమల, పొట్నూరు ధమయంతమ్మ, పొట్నూరు చంటితో పాటు వంద కుటుంబాలు టిడిపలో చేరారు. వీరికి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మామిడి గోవిందరావు కండువా కప్పి సన్మానించారు. ఎంపీ అభ్యర్థి కింజరాపు రామోహన్ నాయుడును, ఎమ్మెల్యే అభ్యర్థి మామిడి గోవిందరావును గెలిపించాలని కోరారు.



పార్టీలో చేరిన వారితో గోవిందరావు

హామీలే మిగిలాయి

- అడుగు తీసి వేయలేని స్థితిలో గ్రామీణ రోడ్లు
- పదేళ్లుగా ఇదే దుస్థితి..
- పట్టించునే దిక్కే లేదు
- అవస్థలు పడుతున్న మండలవాసులు

ప్రజాశక్తి- జి.సిగడాం

మండలంలో పెంట, నాగులవలస, దేవరవలస నుంచి గిర్నిపూడి రోడ్డు, అలాగే నిద్దాం, అద్దోనంపేట, టిడివలస, సంతవురిటి గ్రామాలకు వెళ్ళే అంతర్గత రహదారులు అధ్వానస్థితిలో ఉన్నాయి. మండల కేంద్రం నుంచి పొగిరి మీదుగా పెంట, నాగులవలస వెళ్లే రోడ్లపై నడవాలంటే నరకయాతనే. అలాగే పాలఖద్యం నుంచి టిడి వలస వెళ్ళాలంటే రోడ్డంతా గుంతలతో దర్శనం ఇస్తుంది. మండల కేంద్రం నుంచి అద్దోనంపేట, నిద్దాం గ్రామానికి వెళ్లాలన్నా లేదా మండలానికి గ్రామస్తులు, విద్యార్థులు స్కూల్‌కి రావాలన్నా ఇబ్బందులు తప్పడం లేదు. 2014లో రాష్ట్ర విభజన తర్వాత ఈ రోడ్ల దుస్థితిని పట్టించుకునే వారే లేకుండా పోయారు. ఫలితంగా మండలంలో అనేక గ్రామాలు, వీధులకు వెళ్లే అంతర్గత రోడ్లన్నీ దైన్యస్థితికి చేరుకున్నాయి. రోడ్లపై పెద్దగోతులు ఏర్పడి, వర్షాలు కురిస్తే వాటిల్లో నీరు నిండిపోవడంతో దమ్ము పొలాలను తలపిస్తున్నాయి. కాలినడకన వెళ్లాలంటేనే ఆయా గ్రామాలకు వెళ్లలేని పరిస్థితి ఉందంటే, ఆయా గ్రామాలకు మోటార్ వాహనాలు, ఇతరత్రా వాహనాలు వెళ్లాలంటే చాలా కష్టమని తెలుస్తుంది. రోడ్ల దుస్థితిపై అధికారులు, నేతలకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా స్పందించే దిక్కు లేదని మండల ప్రజల వాపోతున్నారు. విభజన తర్వాత టిడిపి, వైసిపి రెండు ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చినా ఏ ఒక్కరూ తమ గోడును పట్టించుకునే పరిస్థితి లేదంటున్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను రెండు ప్రభుత్వాలు పట్టించుకోలేదని, దీంతో గోతుల రోడ్లపై అవస్థలు పడుతున్నామని ఆందోళన చెందుతున్నారు. స్కూల్‌కు వెళ్లే విద్యార్థులు సైకిల్ మీద వెళ్లి రాలేని పరిస్థితిలో ఉన్నామని వాపోయారు. విద్యార్థులు ఒక్కోసారి ఆ గుంతల్లో పడిపోయిన సంఘటనలు ఉన్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం, స్థానిక నేతలతో పాటు అధికారులు స్పందించి, మండల కేంద్రంలోని ఎస్‌సి, ఎస్‌టి, బిసి కాలనీల రహదారులను బాగుచేయించి నడిచి వెళ్లేందుకు యోగ్యంగా మార్చాలని పెంట, నిద్దాం ప్రజలు కోరుతున్నారు. ఎన్నికల వేళ రోడ్లు వేస్తాం, ఇతర సౌకర్యాలు కల్పిస్తామని హామీలు ఇచ్చిన నేతలు కనిపించడం లేదు. నడిచి వెళ్లేందుకు కూడా వీలు లేనంతగా రోడ్లు పాడయ్యాయి. ఆస్పత్రికి, ఇతరత్రా అత్యవసర పరిస్థితుల్లో ఆటోలు, ఇతర వాహనాలు వచ్చే పరిస్థితి లేదు. అధికారులు, నేతలు కళ్లు తెరిచి మా కష్టాలు చూడండి. రోడ్లు బాగుచేయండి అని గ్రామస్తులు కోరుతున్నారు.



గోతులమయంగా ధవళపేట నుంచి సంతవురిటి వెళ్లే రహదారి



పాలఖండ్యాం నుంచి టిడివలస వెళ్లే రహదారి



పెంట గ్రామానికి వెళ్లే రహదారి



గ్రామాల్లో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

పోలీసుల కవాతు

ప్రజాశక్తి- రణస్థలం

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో స్వేచ్ఛగా తమ ఓటుహక్కు వినియోగించు కోవాలని ఎస్ఐ కె.గోవిందరావు అన్నారు. ఎస్‌పి జి.ఆర్.రాధిక ఆదేశాల మేరకు మండలంలోని రణస్థలం, రావాడ గ్రామాల్లో ఎస్ఐ ఆధ్వర్యంలో రాజస్థాన్ స్టేట్ స్పెషల్ పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడాతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టామన్నారు. పోలీసులు భద్రత కల్పిస్తారనే ఆలోచన ప్రజల్లో కల్పించే ఉద్దేశంతో కవాతు నిర్వహించినట్లు తెలిపారు. ఎన్నికలకు అంతరాయం కల్పించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అందరూ ఎన్నికల నియమావళి తప్పకుండా పాటించాలని, ఎలాంటి ప్రలోభాలకు గురి కావవద్దని సూచించారు. ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించినా, గొడవలు సృష్టించాలని చూసినా వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమస్యాత్మక ప్రాంతాల్లో భద్రతా దళాల పహారా పెంచామని తెలిపారు.




మెడల్స్‌తో విద్యార్థులు

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి- రణస్థలం రూరల్

జిల్లా కేంద్రంలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో ఆదివారం జరిగిన రాష్ట్రస్థాయి పెన్‌కాక్ సెలట్ పోటీల్లో రణస్థలం విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. ఈ పోటీల్లో 22 మంది విద్యార్థులు పాల్గొన్నారు. 9 మందికి గోల్డ్ మెడల్, 11 మందికి సిల్వర్, ఒక విద్యార్థి బ్రాంజ్ మెడల్స్ సాధించి తమ సత్తాచాటారని, గోల్డ్, సిల్వర్ మెడల్స్ సాధించిన విద్యార్థులు జూలైలో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారని శ్రీ పరశురామ యుద్ధ కళాక్షేత్రం శిక్షకుడు లింగాల ఈశ్వరావు సోమవారం తెలిపారు. వీరికి మెడల్స్, గుర్తింపుపత్రాలు అందించా మన్నారు.



జ్ఞాపికను స్వీకరిస్తున్న అక్షయ్

అరసవల్లి సందర్శించిన ట్రైనీ ఐఎఎస్

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయాన్ని సోమవారం ట్రైనీ ఐఎఎస్ అక్షయ్ సందర్శించారు. ఆయనకు ఆలయ మర్యాదలతో అర్చకులు స్వాగతించారు. ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సేవల అనంతరం అనివేటి మండపంలో స్వామివారి శేషవస్త్రాలను కప్పి జ్ఞాపికను ఆలయ సీనియర్ అసిస్టెంట్ కృష్ణమాచార్యులు అందజేశారు.

కార్మికుల సమస్యలను పరిష్కరిస్తాం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

రిమ్స్ కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్ హామీనిచ్చారు. సోమవారం రిమ్స్ ఆస్పత్రిని సందర్శించిన ఆయనను రిమ్స్ కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులు కలిసి సమస్యలను వివరించారు. వేతనాలు సకాలంలో అందడం లేదని, ఇఎస్ఐ, పిఎఫ్ వంటి కార్మిక సంక్షేమ కార్యక్రమాలకు డబ్బులు జమ కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏళ్ల తరబడి పని చేస్తున్నా భవిష్యత్‌కు భద్రత కరువైందన్నారు. తక్కువ జీతాలు పొందే కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులకు ప్రభుత్వ పథకాలు వర్తించడం లేదని వివరించారు. ఎన్నికల్లో విజయం సాధించి కార్మికులు, ఉద్యోగుల పక్షాన నిలుస్తానని, ఎంపి రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు ఓటు వేసి విజయాన్ని అందించాలని కోరారు. ఆయనతో పాటు టిడిపి నగర అధ్యక్షులు మాదారపు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి నాగ భూషణం, గిరిజా శంకర్, మూకళ్ల సింహాద్రి నాయుడు, కె.వి. ఎస్.నాయుడు(బుజ్జి), భాస్కర్, రౌతు సంతోష్, పాల్గొన్నారు.



అవుట్ సోర్సింగ్ ఉద్యోగులతో మాట్లాడుతున్న గొండు శంకర్

ఎన్నికల కోడ్ వర్తించదా.?

ప్రజాశక్తి- ఆమదాలవలస

రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు ఇలాకాలో ఎన్నికల కోడ్ వర్తించదా అంటూ పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. శ్రీకాకుళం నియోజకవర్గం ఆమదాలవలస పురపాలక సంఘం పరిధిలో చింతాడలో శ్రీకాకుళం-ఆమదలవలస ప్రధాన రహదారి ప్రక్కన ఉన్న ఓ ఇంటిపై సుమారు 20 వైసిపి జెండాలు ఎగురుతున్న సంఘటన చూసిన ప్రతిఒక్కరూ ఎన్నికల అధికారుల విధి నిర్వహణపై గుసగుసలాడు కుంటున్నారు. ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలో ఉన్న చింతాడ ఓటర్లు శ్రీకాకుళం అసెంబ్లీ నియోజక ‾వర్గంలో ఓట్లు కలిగిఉన్నారు. ఈ నియోజకవర్గంలో రాష్ట్రమంత్రి ధర్మాన ప్రసాదరావు ప్రస్తుతం ప్రాతినిధ్యం వహిస్తూ ఇప్పుడు జరిగే ఎన్నికల్లో కూడా వైసిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. అటువంటి నియోజకవర్గంలో ఓ ఇంటి యజమాని మేడపై ఇష్టాను సారముగా వైసిపి జెండాలు కట్టి తన స్వామి భక్తిని చాటుకున్న సంఘటన ప్రత్యక్షంగా కనిపిస్తుంది. ఇదే రహదారిలో ప్రయాణాలు సాగిస్తున్న ఆమదాలవలస రిటర్నింగ్ అధికారి ఎం.నవీన్, పలు ప్రాంతాలకు వెళ్తున్న జిల్లా కలెక్టర్, ఇతర ఎన్నికల అధికారులు, ఫ్లైయింగ్ స్క్వాడ్ వాహనాలు నిత్యం ఇదే దారిలో రాకపోకలు సాగిస్తూ ఉంటారు. ఎన్నికల కోడ్‌కు విరుద్ధంగా మేడపై ఉన్న వైసిపి జెండాలను చూస్తున్నారే తప్ప ఎటువంటి చర్యలు చేపట్టలేదని పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు.



చింతాడ వద్ద ఓ భవనంపై రెపరెపలాడుతున్న వైసిపి జెండాలు

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

అరసవల్లి శ్రీసూర్యనారాయణ స్వామి ఆలయానికి వచ్చే యాత్రికులకు వేసవి తీవ్రత నుంచి ఉపశమనం కలిగించడానికి బరాటం శ్రీనివాస చక్రవర్తి ఆధ్వర్యాన ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు. వృద్దులు, పిల్లలు ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని జిల్ ఫౌండేషన్ జాడ సాయి ఆధ్వర్యాన 2 వేల మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాలకొండ ప్రశాంత్, బిజిఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు బరాటం శ్రీనివాస చక్రవర్తి పాల్గొన్నారు.



ఓటుహక్కును వినియోగించుకుంటున్న వృద్ధులు

హోం ఓటింగ్ విజయవంతం

ప్రజాశక్తి- రణస్థలం

ఎచ్చెర్ల నియోజకవర్గంలో సోమవారం హోం ఓటింగ్ విధానం విజయవంతమైంది. పోలింగ్ కేంద్రానికి వెళ్లలేని వృద్ధులు, దివ్యాంగులకు ఈ విధానం ఎంతగానో ఉపయోగ పడింది. నడవలేని స్థితిలో ఉన్న వృద్ధులు, దివ్యాంగులు కొన్నిసార్లు పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేయలేకపోయేవారు. ఇప్పుడు ఇంటి నుంచి ఓటు ద్వారా వారంతా ఓటుహక్కును వినియోగించుకున్నారు. నియోజకవర్గంలో వయోవృద్ధులు 53 మంది, వికలాంగులు 25 మంది ఓటు వేసి ఆనందం వ్యక్తం చేశారు. 80 ఏళ్లుపైబడిన వృద్ధులు, 40 శాతం కంటే ఎక్కువ వైకల్యం ఉన్న దివ్యాంగుల నుంచి ఇంటి వద్దే ఓటు వేసేందుకు ఎన్నికల సంఘం అవకాశం కల్పించింది.